తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
jayabheridaily.com
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 04
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 16-07-2023

**విలేకర్లు కావలెను**
జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me



## దుబాయ్ కు చేరుకున్న ప్రధాని మోడీ

**జయభేరి, న్యూఢిల్లీ :**

ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన ముగించుకుని అటు నుంచి దుబాయ్‌కి వెళ్లారు. అబుదాబి ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ఘనంగా స్వాగతం పలికారు.ఈ పర్యటనలో భాగంగా మోదీ, మహమ్మద్ బిన్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఆహార భద్రత, రక్షణ రంగంలో ఇరు దేశాలు పరస్పరం సహకరించుకునే విధంగా ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. వాణిజ్యం విషయంలోనూ కీలక ఒప్పందాలు జరిగే అవకాశాలున్నాయి. ప్రధాని యూఏఈ పర్యటనపై విదేశాంగ శాఖ కీలక వ్యాఖ్యలు చేసింది. యూఏఈ, భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతుందని, ప్రధాని మోదీ పర్యటనతో అది ఇంకాస్త ముందుకెళ్తుందని వెల్లడించింది. "భారత్, యూఏఈ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏళ్లుగా కొనసాగుతోంది. ప్రధాని మోదీ పర్యటనతో ఆ బంధం మరింత బలపడుతుంది. ముఖ్యంగా విద్య, హెల్త్‌కేర్, ఆహార భద్రత,రక్షణ రంగాలపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోనున్నాయి."మోదీ పర్యటన సందర్భంగా దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫాపై మోదీ ఫొటోతో పాటు భారత త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించారు. ఇదే పర్యటనలో ప్రధాని మోదీ అంతర్జాతీయ అంశాల గురించీ చర్చించనున్నారు. కాప్ 28 సదస్సుకి యూఏఈ అధ్యక్షత వహించనుంది. అటు G20 సమ్మిట్‌ని భారత్ లీడ్ చేయనుంది. అందుకే...ఈ రెండు సదస్సులపైనా కీలక చర్చలు జరపనున్నారు

మోదీ. ఫ్రాన్స్‌లో రెండ్రోజుల పాటు పర్యటించారు. ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. ఫ్రాన్స్‌లో UPI చెల్లింపులు చేసేలా కొత్త చట్టం తీసుకురానున్నారు. దీంతో పాటు మిలిటరీ విషయంలోనూ ఇరు దేశాలు పరస్పరం సహకరించుకునేలా ఒప్పందాలు కుదిరాయి. ఫ్రాన్స్, భారత్ మధ్య ద్వైపాక్షిక బంధాలు మొదలై పాతికేళ్లు పూర్తైన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటించారు. ఫ్రాన్స్ మోదీని ఘనంగా స్వాగతించడమే కాకుండా అత్యున్నత అవార్డుతో సత్కరించింది.

## భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో మహా విప్లవం



6 లో

## జూలై 21న విడుదల




8 లో

**తెలంగాణలో ఉచిత విద్యుత్ మాటల మంటలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఏ క్షణంలో రేవంత్ రెడ్డి ఏం చెప్పాలనుకుని ఏ కామెంట్లు చేశారో కానీ ఆ క్షణమే భారత రాష్ట్ర సమితి నాయకులకు కొన్ని నెలలకు సరిపడా ఫీడింగ్ ఇచ్చినట్లయ్యింది. బీఆర్ఎస్ కీలక నేతలు మంత్రులు కేటీరామారావు, హరీశ్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ మొదలుకుని రాష్ట్ర, జిల్లా నాయకులంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ పథకానికి తిలోదకాలిస్తారంటూ వాడవాడలా ప్రచారం చేస్తున్నారు.**

# ఎన్నికల దాకా.. లైవ్ లోనే ఫ్రీ కరెంట్...

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఇపుడు ప్రభుత్వంపై ఆరోపణలు, విమర్శలు చేసే పని తప్పిపోయి.. ఉచిత విద్యుత్ పథకం కొనసాగిస్తామన్న క్లారిఫికేషన్ ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఉచిత విద్యుత్ పథకం క్రెడిట్ వందశాతం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందనడంలో సందేహమే లేదు. ఎల్బీ స్టేడియం వేదికగా రైతాంగానికి ఉచిత విద్యుత్ అమలు చేస్తూ ఏ క్షణంలో వైఎస్ఆర్ సంతకం చేశారో కానీ ఆ పథకాన్ని ఎవ్వరూ రద్దు చేయలేని .. కనీసం సవరించలేని పథకంగా మారింది. విద్యుత్ ట్రాన్స్‌కాంలకు నష్టాలను మూటగడుతున్నా పథకాన్ని కొనసాగించాల్సిన కంపల్షన్ ఇపుడు అధికారంలో ఎవరు వున్నా వారిపై పడుతోంది. నిజానికి ఉచిత విద్యుత్ సౌకర్యం అందరికీ వర్తింప చేయాల్సిన అవసరం లేదు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు వందల ఎకరాలలో పంటలు పండించే భూస్వామ్య రైతులు కూడా ఉచిత విద్యుత్ ఫలాలను పొందుతున్నారు. నిజానికి వారందరికీ వర్తింప చేయాల్సిన మిగతా 2 లో




# గులాబీ కాదు... కమలమే
## క్లారిటీ ఇచ్చిన రాజాసింగ్



**జయభేరి, హైదరాబాద్ :**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్‌లోకి చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. మంత్రి హరీశ్ రావుతో ఆయన సమావేశం అయిన అనంతరం ఈ ప్రచారం మొదలైంది. బీజేపీ రాజా సింగ్ ను పార్టీ నుంచి గతంలో సస్పెండ్ చేశారు. తాను పార్టీ మారబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై తాజాగా రాజాసింగ్ స్పందించారు. బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తున్నారన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, తాను బీజేపీని వదిలి ఏ పార్టీలోకి వెళ్లేది లేదని తేల్చి చెప్పారు.బీజేపీ తనపై విధించిన సస్పెన్షన్ ను ఒకవేళ ఎత్తివేయకపోతే.. రాజకీయ సన్యాసం తీసుకుంటా కానీ.. ఇతర పార్టీల్లోకి చేరే ప్రసక్తే లేదన్నారు. దూల్‌పేటలోని ఓ ప్రభుత్వ ఆస్పత్రి గురించి మాత్రమే మంత్రి హరీశ్ రావు వద్దకు వెళ్లినట్లు తెలిపారు. దూల్‌పేట పై దృష్టి పెట్టి ప్రస్తుతం ఉన్న ఆస్పత్రిని 30 లేదా 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని కోరడానికి మంత్రి వద్దకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసిన ఇద్దరు మంత్రులను కోరానని, ప్రస్తుతం మూడో హెల్త్ మినిస్టర్ గా ఉన్న హరీశ్ రావును కూడా కలిసి ఇదే విషయాన్ని మాట్లాడినట్లు తెలిపారు. దూల్‌పేట ఆస్పత్రి విషయంపైనే కలవాలని అపాయింట్‌మెంట్ అడిగితే ఇచ్చారని, ఆస్పత్రి విషయం గురించి అడగడానికి మాత్రమే మంత్రి ఇంటికి వెళ్లినట్లు వెల్లడించారు. దూల్‌పేటలోని చిన్న ఆస్పత్రిని మోడల్ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశానన్నారు. దానిపై స్పందించిన హరీశ్ రావు.. అధికారుల బృందాన్ని పంపించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రాజా సింగ్ తెలిపారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. అలాగే కాషాయం, బీజేపీ నా నరనరాల్లోనూ ఉందని పేర్కొంటూ ట్విట్టర్ లో ఓ వీడియో పోస్టు చేశారు. అత్యంత వివాదాస్పదమైన ఓ వీడియోను యూట్యూబ్‌లో అప్ లోడ్ చేశారు రాజాసింగ్. దానిపై రాత్రికి రాత్రే తీవ్ర దుమారం రేగడంతో పోలీసులు వెంటనే స్పందించి... యూట్యూబ్ నుంచి ఆ వీడియోను తొలగింపచేశారు. వెంటనే రాజాసింగ్‌ను అరెస్ట్ చేశారు. ఈ వీడియో తీవ్ర వివాదం కావడంతో బీజేపీ పార్టీ వెంటనే స్పందించి పార్టీ నుంచి రాజాసింగ్ ను సస్పెండ్ చేసింది. హైదరాబాద్‌లో స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారుఖీ ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శనకు అనుమతి ఇవ్వవొద్దని రాజాసింగ్ డిమాండ్ చేశారు.ఆయన గతంలో హిందూ దేవుళ్లను అవమానిస్తూ స్టాండప్ కామెడీ చేశారని.. అందుకే ప్రదర్శనకు అంగీకరించబోమన్నారు. కేటీఆర్ ప్రత్యేక ఆహ్వానం మీద మునావర్ షో ఇవ్వడానికి వచ్చినందున పోలీసులు కూడా ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకుని షోను సక్సెస్ చేశారు. తమ కార్యకర్తలు టిక్కెట్లు కొన్నారని.. మునావర్‌ను కొడతామని.. వేదికను తగులబెడతామని హెచ్చరించారు. అయితే అలాంటిదేమీ జరగలేదు. మునావర్ షోకు అనుమతి తాను చేయాల్సింది చేస్తానని ఆయన హెచ్చరించారు. ఆ ప్రకారం.. వీడియోను విడుదల చేసినట్లుగా తెలుస్తోంది. ఓ వర్గం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే అవకాశం ఉండటంతో పోలీసులు వేగంగా స్పందించారు. వీడియోను తీసేయించినా ఆ విషయం మాత్రం వైరల్ అయింది.



5 లో

**లైంగిక వేధింపులు 10సెకన్లు నేరం కాదు...**

## కోర్టు తీర్పుపై నెటిజన్ల ఫైర్!

## ప్రకృతిని కాపాడుకుందాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**పర్యాటక రంగాభివృద్ధికి భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. నేడు టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాల ఎజెండా నిర్దేశించడంతోపాటు ఈ సమావేశాలను ముందుండి నడిపామన్న కేంద్ర పర్యాటక మంత్రి**



4 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

మొదటిపేజీ తరువాయి

## లైవ్ లోనే ఫ్రీ కరెంట్

అవసరం లేదు. ఎందరో టాక్స్ పేయర్లు చెల్లిస్తున్న పన్నుల రూపంలో వచ్చి పడుతున్న నిధులను ఇలా ధనిక రైతులకు కూడా వర్తింపజేయడం సమంజసం కూడా కాదు. కానీ ఉచిత విద్యుత్ పథకంలో కనీసం సవరణ చేయాలన్నా కూడా ప్రభుత్వాధినేతలు జంకాల్సిన పరిస్థితి నెలకొంది. ''ఉచితాలపై సమీక్ష'' జరగాలని సాక్షాత్తు సుప్రీం కోర్టు చెప్పినా దానికి ఆచరణలో పెట్టేందుకు ఏ ఒక్క రాజకీయ పార్టీ సాహించలేని పరిస్థితి. ఉచిత విద్యుత్ ఒక్కటే కాదు.. రకరకాల కారణాలు, వర్గాల పేరిట కోట్లాది మందికి నగదు పంపిణీ పథకం కూడా ప్రజలను సోమరులను చేసేదే. కానీ, ఓట్ల వేటలో ప్రతీ రాజకీయ పార్టీ ఉచితాలను నమ్ముకుంటోంది. మొన్నటి కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సమయానికి ఉచితాల పేరిట ఓట్ల వేట మరింత ముదిరిపోయింది. వచ్చే ఎన్నికల నాటికి ఇంకెన్ని ఉచితాలను చూడాల్సి వస్తుందోనని రక రకాల పన్నులను క్రమం తప్పకుండా కడుతున్న వేతన జీవులు, మధ్యతరగతి ఉద్యోగులు బెదిరిపోతూ చూస్తున్నారు.

ఈ అంశాన్ని పక్కన పెడితే, ఉచిత విద్యుత్ పథకం గురించి మాట్లాడిన రేవంత్ రెడ్డి.. తాజాగా 2000లో హైదరాబాద్ బషీర్‌బాగ్ కాల్పుల అంశాన్ని ప్రస్తావించారు. ఆనాటి కాల్పులకు అంతర్గత కారకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పేందుకు యత్నించారు. నిజానికి ఆనాడు కేసీఆర్ మంత్రి పదవిని కాంక్షించి భంగపడి.. దక్కిన డిప్యూటీ స్పీకర్ పదవిని ఆస్వాదించలేని తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. భవిష్యత్ రాజకీయానికి కొత్త పంథాను వెతుక్కుంటూ తెలంగాణ ఉద్యమ ప్రారంభ సన్నాహాలలో ఉన్నారు. అలాంటి అసంతృప్త నేత ఆనాడు రాజకీయ చాణక్యునిగా కొందరిచే కీర్తింపబడుతున్న నారా చంద్రబాబునాయుడుని ఏ మేరకు, ఏ మార్గంలో ప్రభావితం చేయగలడన్నది ఆలోచించాల్సిన ప్రశ్నే. 2000లో విద్యుత్ సంస్కరణలను శరవేగంగా అమలు చేస్తున్న సీఎంగా చంద్రబాబు దేశంలో అందరి దృష్టినీ ఆకర్షించారు. ఉత్తరాది రాష్ట్రాలు సంస్కరణలపై కనీసం ఆలోచన కూడా చేయని తరుణంలో చంద్రబాబు విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తూ ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు (ఏపీఎస్ఈబీ)ని మూడు ముక్కలు చేసి.. విద్యుత్ జనరేషన్, విద్యుత్ ట్రాన్స్‌మిషన్, విద్యుత్ డిస్ట్రిబ్యూషన్‌లను మూడు కార్పొరేషన్లుగా చేసింది చంద్రబాబు ప్రభుత్వం. ఈ ప్రక్రియ 1997 నుంచి 2000 దాకా కొనసాగింది.విద్యుత్ రంగాన్ని ప్రయివేటుపరం చేయడాన్ని ఆనాడు వామపక్షాలు గట్టిగా వ్యతిరేకించాయి. ప్రైవేటీకరణతో విద్యుత్ వినియోగదారులపై భారీగా భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి. అనుకున్నట్లుగానే 2000లో విద్యుత్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దీన్ని కమ్యూనిస్టులు గట్టిగానే వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగారు. ఈ ఉద్యమంలో భాగస్వామిగా మారిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలను కొనసాగించింది. అదే క్రమంలో ఆగస్టు 28, 2000న చలో అసెంబ్లీకి రాజకీయ పక్షాలు పిలుపునిచ్చాయి. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో అసెంబుల్ అయిన సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు అసెంబ్లీ వైపు ర్యాలీలుగా వస్తున్న క్రమంలో బషీర్‌బాగ్ ఉద్యమ కేంద్రంగా మారింది. అక్కడే కాల్పులకు తెగబడ్డాయి ఆనాటి పోలీసు బలగాలు. ఫలితంగా స్పాట్ ఇద్దరు.. ఆసుపత్రిలో మరికొందరు మరణించారు. ఈ కాల్పుల ఉదంతం చంద్రబాబు రాజకీయ చరిత్రలో మచ్చగా నిలిచింది అని చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే ఆనాటి విపక్ష నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం దాకా పాదయాత్ర చేశారు. తాము అధికారంలోకి వస్తు రైతులకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. ఈ ఉచిత హామీ అప్పుడప్పుడే గాడిలో పడుతున్న విద్యుత్ రంగానికి పెనుభారంగా పరిణమిస్తుందని సీఎం చంద్రబాబు సహా అధికారంలో వున్న వారంతా వాదించారు. భారమైన రైతులకోసం భరించాల్సిందేనన్న వైఎస్ఆర్ తాను ముఖ్యమంత్రి కాగానే తొలి ఫైలుగా ఉచిత విద్యుత్ పథకాన్ని ఆమోదించారు. గత 19 ఏళ్ళుగా ఉచిత విద్యుత్ స్కీంకు అలవాటు పడిపోయారు రైతులు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా ఈ స్కీంని రెండు తెలుగు రాష్ట్రాలు కొనసాగిస్తూనే వున్నాయి.ఇపుడు రేవంత్ రెడ్డి అయినా మరొకరు అయినా ఉచిత విద్యుత్‌లో చిన్న మార్పు కూడా చేయలేని పరిస్థితి. ఆ సంగతి రాజకీయ పార్టీలన్నింటికీ తెలుసు. కానీ అందివచ్చిన అవకాశాన్ని ఏ రాజకీయ పార్టీ, ఏ రాజకీయ నాయకుడు వదులుకోడు. క్లారిటీతో ప్రకటన చేయలేకపోయిన రేవంత్ రెడ్డి.. అధికార బీఆర్ఎస్ నేతలకు చక్కని అంశాన్ని అందించారు. ఇపుడు క్లారిటీ ఇచ్చుకోవాల్సిన అగత్యాన్ని సొంత పార్టీ నేతలకు కల్పించారు. బీఆర్ఎస్ నాయకులు ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి కామెంట్లను ఇప్పుడే వదులుకోవు. ఇంకా చెప్పాలంటే వచ్చే ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి మాటల వీడియోలు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల స్క్రీన్స్‌పై ప్లే అవుతాయి. దీనిని తప్పించుకునేందుకు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు మరేదైనా పెద్ద అంశం దొరికితే తప్ప ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య మాటల తూటాలు ఇప్పట్లో ఆగవనే చెప్పాలి.

## 26 నుంచి భారత్ గౌరవ్ ట్రైన్




**జయభేరి, హైదరాబాద్ :**

ఐఆర్‌సిటిసి ప్రారంభించిన భారత్ గౌరవ్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో 9వ టూరిస్ట్ రైలు బుకింగ్స్ ప్రారంభించారు. సికింద్రాబాద్ నుంచి పుణ్య క్షేత్ర యాత్ర పేరుతో పూరికాశీఅయోధ్యలకు ప్రత్యేక పర్యాటక రైలును ఐఆర్‌సిటిసి ప్రకటించింది పర్యాటక ప్రాంతాలకు ప్రయాణికులకు తీసుకువెళ్లేందుకు ఐఆర్‌సిటిసి ప్రారంభించిన భారత్ గౌరవ్ రైలుకు ప్రయాణికుల నుంచి ఆదరణ పెరుగుతోంది. దీంతో 9వ విడత పుణ్యక్షేత్ర యాత్రను జులై 26న ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌సిటిసిప్రకటించింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రయాణీకులకు దేశంలోని తూర్పు, ఉత్తర భాగంలోని పురాతన మరియు చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించడానికి ఈ పర్యాటక రైలు అవకాశాన్ని కల్పిస్తుంది. ఉత్తర భారతంలోని ముఖ్యమైన యాత్ర మరియు చారిత్రక ప్రదేశాలను కవర్ చేస్తూ ప్రయాణం సాగుతుంది.తెలంగాణ, ఏపీలోని ఏనిమిది ముఖ్యమైన స్టేషన్లలో ప్రయాణికులకు రాకపోకలు సాగించవచ్చు. టూరిస్ట్ సర్క్యూట్ రైలు తెలంగాణలోని సికింద్రాబాద్ , కాజీపేట , ఖమ్మంతో మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట్ , పెందుర్తి మరియు విజయనగరంలో కూడా రాకపోకలు సాగించడానికి వీలు కల్పిస్తుంది.భారత గౌరవ్ రైలు పుణ్య క్షేత్ర యాత్ర 9 రోజుల వ్యవధిలో ఉత్తర భారతదేశంలోని పూరి , కోణార్క్ , గయ, వారణాసి, అయోధ్య , ప్రయాగ్‌రాజ్ వంటి స్థలాలను కవర్ చేస్తూ సాగుతుంది.సికింద్రాబాద్ నుండి ప్రారంభించే యాత్రలో మధ్యలో పలు స్టేషన్ల నుండి కూడా ప్రయాణికులు ఈ రైలు ఎక్కేందుకు వీలు కల్పించారు. ఈ రైలులో అన్ని వర్గాల ప్రయాణికులకు యాత్రలో పాల్గొనేలా కోచ్‌లను ఏర్పాటు చేశారు. 2 ఏ సీ 1 కోచ్, 3ఏసీ 3 కోచ్‌లు, స్లీపర్ 7 కోచ్‌లతో ప్రత్యేక రైలును నిర్వహిస్తున్నారు.9వ విడత భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు పుణ్య క్షేత్ర యాత్ర, పూరికాశీఅయోధ్య జూలై 26 2023 నుండి 3 ఆగస్టు, 2023 వరకు సాగుతుంది. పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా పూరి కోణార్క్ గయ వారణాసి అయోధ్య ప్రయాగ్‌రాజ్‌ల మీదుగా తిరిగి సికింద్రాబాద్ చేరుకుంటుంది. 26 తేదీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి 12:00 గంటలకు బయలుదేరుతుంది యాత్ర మొత్తం 8 రాత్రులు, 9 రోజులు పాటు సాగుతుంది.టిక్కెట్ ధర ఒక్కొక్కరికి ధర జీఎస్టీతో కలిపి ఎకానమీ ప్రయాణానికి స్లీపర్ కోచ్‌లో రూ. 15075 ఛార్జీచేస్తారు. థర్డ్ ఏసీలో ప్రయాణానికి రూ. 23875వసూలు చేస్తారు. కంఫర్ట్ కేటగిరీలో 2 ఏసీ ప్రయాణానికి రూ. 31260 వసూలు చేస్తారు.

బుకింగ్‌ల కోసం IRCTC: http://www.irctctourism.com వెబ్‌సైట్‌ని సందర్శించండి. మరింత సమాచారం కోసం హెల్ప్‌లైన్‌లు అందుబాటులో ఉంటాయి.

సికింద్రాబాద్: 04027702407, 9701360701, 8287932228, 8287932229, 9110712752, 9390112760, విజయవాడ: 8287932319, తిరుపతి 8287932313, 8287932317

# ఎన్నికల వేళ.. మెదక్ లో ఫ్రీ లైసెన్స...

## తాయిలాలు ప్రారంభించేసిన నేతలు

**జయభేరి, మెదక్ :**

తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయ్.. ఇంకేముంది పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇప్పటినుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయ్.. ఎన్నికలకు ఇంకా చాలా సమయముంది.. కానీ.. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని యువతను ఆకర్షించే పనిలో పడ్డాయట బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు.. ఇప్పటి నుండే నియోజకవర్గ పరిధిలో ఉన్న యువతీ, యువకులకు గాలం వేస్తున్నారు.. ప్రస్తుతం దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఉన్న యువతీ, యువకులు ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయాల వద్ద క్యూ కడుతున్నారట.. ఎందుకో తెలుసా..? ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం.. అవును మీరు విన్నది నిజమే ప్రస్తుతం దుబ్బక నియోజకవర్గ పరిధిలో ఇదే ఇంట్రస్ట్ టాపిక్ అయ్యింది. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పిస్తున్నారు అక్కడి ఎమ్మెల్యే రఘునందన్ రావు.. ఎంపీ కొత్త ప్రభకర్ రెడ్డి..మొదట ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రకటించారు. 18 ఏళ్ళు నిండిన టూవీలర్ లైసెన్స్ కోసం తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. దీంతో నియోజకవర్గ పరిధిలోని యువతీ, యువకులు పెద్ద ఎత్తున్న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కి తరలివచ్చారు. ఇది గమనించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కూడా యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని ఫిక్స్ అయ్యారట.. మెదక్ ఎంపీగా ఉన్న కొత్త ప్రభకర్ రెడ్డిది కూడా ఇదే నియోజకవర్గం కావడం.. దీనికి తోడు వచ్చే ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచి పోటీలో ఉండాలని అనుకుంటున్న నేపథ్యంలో.. ఎంపీ కొత్త ప్రభకర్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి టూ వీలర్ లైసెన్స్ తో పాటు, ఫోర్ వీలర్ లైసెన్స్, దీనితో పాటు ఒక హెల్మెట్ కూడా ఇస్తాం అని ప్రకటించేశారు..ఇంకేముంది.. దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉచిత లైసెన్స్ సందడి కొనసాగుతోంది. ప్రస్తుతం టూ వీలర్ లెర్నింగ్ లైసెన్స్ కు 300 రూపాయలు.. పర్మినెంట్ లైసెన్స్ కి 750 రూపాయలు ప్రభుత్వ ఫీజు ఉంది.

అలాగే టూ&ఫోర్ వీలర్ లెర్నింగ్ లైసెన్స్ కు 450 రూపాయలు. పర్మినెంట్ లైసెన్స్ కి 1400 రూపాయల ఫీజు ఉంది. కాగా వీటికి అయ్యే ఖర్చును మొత్తం ఎమ్మెల్యే, ఎంపీనే చెల్లిస్తున్న నేపథ్యంలో యువత కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి అప్లికేషన్లు ఇస్తున్నారు. ఇప్పటివరకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కార్యాలయానికి 12 వేల దరఖాస్తులు రాగా, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యాలయానికి 13,411 దరఖాస్తులు వచ్చాయిదుబ్బాక నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను చూ



సిపక్క నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,ఇతర నేతలు కూడా ఇదే బాటలో వెళ్లాలని ఫిక్స్ అయ్యారట.. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కూడా తన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని యువతీ, యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ప్రారంభించారు. అక్కడ కూడా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు యువత భారీగానే తరలివచ్చారు.. మరోవైపు రెండు రోజుల్లో సంగారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ సంస్థ చైర్మన్ కూడా దీని ప్రారంభిస్తానని చెప్పారు. ఇలా పోను, పోను ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ఉమ్మడి మెదక్ జిల్లా అంత వ్యాపించే అవకాశం ఉందని రాజకీయ నేతలు పేర్కొంటున్నారు.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతలు తమకు అందిస్తున్న ఈ ఆఫర్లు చూసి యువత కూడా మురిసిపోతోంది.. ఇప్పుడే ఇలా ఉందంటే.. భవిష్యత్తులో ఇంకెన్ని ఆఫర్లో అంటూ యువతీయువకులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.

# ఓరుగల్లులో రాజకీయ వేడి




**జయభేరి, వరంగల్ :**

నా రూటే సపరేటు.. నేను కనుసైగ చేస్తే వేరేలా ఉంటది.. ఇలాంటి డైలాగ్స్ అప్పుడప్పుడు ఎమ్మెల్యే శంకర్ నాయక్ నోటివెంట వింటుంటాం... కానీ ఇప్పుడు ఆయన నోటి వెంట మాటరావడం లేదు... కానీ స్వంత పార్టీలో తిరుగుబాటు నేతల గళం మాత్రం పెరిగింది... ఈ ఎమ్మెల్యే మాకొద్దంటూ తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారు.. రోజుకో అసమ్మతి నేతలు సమావేశమై మానుకోటలో హీట్ రగిలిస్తున్నారు.. అసలేం జరిగింది..? శంకరన్న స్వంత పార్టీలో ఎందుకంత వ్యతిరేకత..మంత్రి కేటీఆర్ మహబూబాబాద్ పర్యటన తర్వాత స్టానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై తీవ్రస్థాయిలో తిరుగుబాటు మొదలైంది.. స్వంతపార్టీ నాయకులే ఆయనపై తిరుగుబావుట ఎగురవేస్తున్నారు.. ఈ ఎమ్మెల్యే మాకొద్దు.. అభ్యర్థిని మారిస్తేనే ముద్దు.. అనే నినాదంతో అసమ్మతి సెగలు రగిలిస్తున్నారు. ద్వితీయశ్రేణి క్యాడర్ అంతా రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఎమ్మెల్యే మార్పు కోసం డిమాండ్ చేస్తున్నారు.. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిని మారిస్తేనే తాము పార్టీకి సహకరిస్తాం.. లేదంటే గులాబీ కండువా కప్పుకున్నా మాకు నచ్చిన వారికి సహకరిస్తామని తీర్మానాలు చేసి పార్టీ అధిష్టానానికి పంపుతున్నారు. మూడురోజుల మహబూబాబాద్ శివారులోని ఓ మామిడి తోటలో బీఆర్ఎస్ కౌనిలర్లు, ముఖ్యనాయకులు సమావేశమయ్యారు.. శంకర్ నాయక్ కు టిక్కెట్ ఇస్తే తాము సహకరించమని మూకుమ్మడిగా ప్రకటించారు. వాళ్ళను లైట్ తీసుకున్న శంకర్ నాయక్.. ఇలాంటివారు కామన్ వారి విజ్ఞతకే వదిలేస్తున్నా అని ప్రకటించి చేతులు దులుపుకొన్నారు. మహబూబాబాద్ లో రాజుకున్న అసమ్మతి సెగలు ఇప్పుడు అన్ని మండలాలకు విస్తరిస్తుంది. కేసముద్రం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రహస్య సమావేశం ఏర్పాటు చేశారు.. కేసముద్రం మాజీ సర్పంచ్ నివాసంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కీలక భేటీ అయ్యారు. ఆయన్ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేస్తే తమను పట్టించుకోకపోగా, నోటి దురుసుతో మాపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు.. ఎమ్మెల్యే శంకర్ నాయక్ టిక్కెట్ ఇస్తే తాము సహకరించే ప్రసక్తేలేదని తీర్మానం చేసి పార్టీ అధిష్టానానికి పంపారుశంకర్ నాయక్ పై స్వంతపార్టీలో ఇంత పెద్దయెత్తున జరుగుతున్న తిరుగుబాటు ఆసక్తికర చర్చగా మారింది... ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేయిస్తున్నారా..? లేక కార్యకర్తలు, నాయకులే కడుపు మండి రోడ్డెక్కుతున్నారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, శంకర్ నాయక్ వర్గీయులు మాత్రం ఇదంతా ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు ఆడిస్తున్న మైండ్ గేమ్ అని ఆరోపిస్తున్నారు.. శంకర్ నాయక్ కు టిక్కెట్ రాకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు.. ఏది ఏమైనా మహబూబాబాద్ బీఆర్ఎస్‌లో ముదిరిన ముసలం... శంకరన్న దూకుడు... ఓరుగల్లు రాజకీయ ముఖచిత్రంలో హాట్ హాట్ చర్చగా మారింది.

# నియోజకవర్గంలో 100 మందికి లక్ష సాయం

**జయభేరి, హైదరాబాద్ :**

బీసీల్లో వెనుకబడిన చేతివృత్తులు, కుల వృత్తుల కుటుంబాలకు ఇవాల్టి నుంచి రూ. లక్ష సాయం అందించనుంది సర్కార్. తొలి విడతలో భాగంగా లబ్ధిదారులను గుర్తించింది. తెలంగాణలోని బీసీ చేతి, కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం పథకాన్ని తెలంగాణ సర్కార్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కాగా.... లబ్ధిదారుల ఎంపిక పై కసరత్తు పూర్తి చేసింది. తొలి విడతలో భాగంగా... ఎంపికైన లబ్ధిదారులకు ఇవాల్టి నుంచి చెక్కులను అందజేయనుంది. ప్రతి నియోజకవర్గానికి 300 మంది చొప్పున ఇవ్వనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,700 మందికి రూ.లక్ష సాయం అందనుంది. చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ స్కీమ్ ను దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచిర్యాల వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు చెక్కులను కూడా అందజేసిన సంగతి తెలిసిందే. రూ. లక్ష సాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 5,28,862 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. వీటిని పరిశీలించిన తర్వాత... తొలి విడతలో భాగంగా ఎవరిని ఎంపిక చేయాలనే దాన్ని నిర్ణయించారు అధికారులు. ఇందులో భాగంగా... ఇవాళ లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తారు.మరికొన్ని విడతల్లో అర్హులైన వారిన ఎంపిక చేస్తారు. జూలై 18 నుంచి మిగిలిన దరఖాస్తుల పరిశీలన ప్రారంభం కానున్నది. ఇదే విషయంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన చేసింది. విడతల వారీగా ప్రతి నెల 15వ తేదీన చెక్కులను అందజేస్తామని పేర్కొంది. ప్రతి నెల 5వ తేదీలోపు కలెక్టర్లు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి



పంపిస్తారు. ఇన్‌చార్జి మంత్రులు ధ్రువీకరించిన జాబితాలోని లబ్ధిదారులకు ప్రతి నెలా 15లోగా స్థానిక ఎమ్మెల్యేలు రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తారు. దరఖాస్తు ఫారంను ఏ ఆఫీసులోనూ, ఏ అధికారికి అందజేయాల్సిన అవసరం లేదు. లబ్ధిదారులు నెలరోజుల్లోగా తమకు నచ్చిన, కావాల్సిన పనిముట్లను, సామగ్రిని కొనుకోవాలని.... ఆ నిర్ణయాధికారం పూర్తిగా లబ్ధిదారులదేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. సంకొనుగోలు చేసిన యూనిట్ల ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

**స్కీమ్ మార్గదర్శకాలు...**

లక్ష రూపాయ ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు బీసీ కులవృత్తిదారులు, చేతివృత్తిదారులు అర్హులు అవుతారు.

కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వృత్తుల అభ్యున్నతికి ఆర్థిక సాయం అందిస్తారు.

ఆయా కులాల పనిముట్ల కొనుగోలు, ఆధునీకరణ లేదా ముడిసరుకు కొనుగోలుకు మాత్రమే ఆర్థిక సాయం అందిస్తారు.

దరఖాస్తుదారుల వయస్సు జూన్ 2 నాటికి 18 55 ఏళ్లు ఉండాలి.

వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదు. దరఖాస్తు తేదీ నుంచి గత 5 ఏండ్లలో ఏ ప్రభుత్వ శాఖ ద్వారా కూడా లబ్ధిపొందినవారు అర్హులు కారు. ఇక 201718లో రూ.50 వేల ఆర్థిక సాయం పొందిన వారు ఈ స్కీమ్ కు అనర్హులు అవుతారు. జూన్ 20 తేదీ వరకు అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రేషన్‌కార్డు, కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో కూడిన దరఖాస్తులను స్వీకరించారు.

# చర్లపల్లి డివిజన్లో అభివృద్ధి శూన్యం

## బస్తీ నిద్ర మనకోసం.. మన బస్తి సమస్యల పరిష్కారం కోసం

**జయభేరి, మేడిపల్లి :**



ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్లో బస్తీ సమస్యల పరిష్కారం కోసం బస్తీనిద్ర కార్యక్రమాన్ని చేపట్టిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. చర్లపల్లి డివిజన్లో భరత్ నగర్, పెద్ద చర్లపల్లి బస్ స్టాప్ వెంకటరెడ్డి నగర్, చిన్న చెర్లపల్లి, నేతాజీ నగర్, అంబేద్కర్ నగర్, చర్చ్ కాలనీ, వి ఆర్ కాలనీ, ఐజి కాలనీ లలో గడపగడపకి పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది. తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నుండి అనేకమంది యువకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. యాత్రను ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చర్లపల్లి డివిజన్ భరత్ నగర్లో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు డ్రైనేజీ సమస్య చిన్నపాటి వర్షానికి అక్కడ నీళ్లు నిలుచుకోవడం జరుగుతుందని, రాబోయేది వర్షాకాలం కాబట్టి అధికారులు వెంటనే ఇది సమస్యను పరిష్కరించాలని వారు హెచ్చరించారు. ఐజి కాలనీలో డ్రైనేజీ సమస్య నేటికీ అదే విధంగా ఉండి మురికి నీరు అంత కాలనీ గుండ ప్రవహిస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ డెంగ్యూ మలేరియా లాంటి వాదులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చర్లపల్లి నుండి ఐజి కాలనీ వెళ్లే ప్రధాన రహదారిపై వంతెనను నిర్మిస్తానని కాల యాపన చేస్తూ నిర్మించిన వంతెన కూడా బడా బాబులకు అనుగుణంగా అంటే గ్రేటెడ్ కమ్యూనిటీ వారికి అనుకూలంగా కట్టడం జరిగింది. చర్లపల్లి డివిజన్లో మూడు ఎకరాల్లో ఉన్న స్మశానవాటికల్లో కనీస వసతులు లేక స్నానాలకు స్నానాలు గదులు మరియు శవం కాల్చడానికి పైకప్పు కూడా లేక సగం కాలనీ శవం దర్శనం ఇవ్వడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 9 ఏళ్లు గడుస్తున్న ఏ ఒక్కరికి కనీసం వృద్ధాప్య పింఛన్లు కానీ, వితంతు పింఛన్లు కానీ, రేషన్ కార్డులు కానీ, దళిత బంధుకాన్ని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ, వారికి అందట్లేదని కాలనీలలో ప్రజలు వారి సమస్యని రాగిడి లక్ష్మారెడ్డి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇలా ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడమే తప్ప ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టారని, రాగిడి లక్ష్మారెడ్డి గారు ఎద్దేవా చేశారు. మొద్దు నిద్రపోతున్న ప్రజాప్రతినిధులు అధికారులు ఎక్కడి సమస్యలు అక్కడే కావున రాబోయేది వర్షాకాలం కాబట్టి చిన్న వర్షానికి కాలనీలన్ని జయలయం అవుతూ ఇబ్బందులు పడతారని కావున ముందస్తు చర్యగా వీటన్నిటిని పరిష్కరించాలని రాగిడి లక్ష్మారెడ్డి గారు అధికారులను హెచ్చరించడం జరిగింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇందిరా గృహకల్ప ఇల్లు నిర్మించి వారికి ఇవ్వడం జరిగిందని అప్పుడు వేసిన రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఉందని. ప్రజా సమస్యల పట్ల దగ్గరగా వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని బస్తీలో గడపగడపకు పాదయాత్ర చేస్తూ బస్తీ నిద్ర కార్యక్రమాన్ని చేపట్టి వారి సమస్యలు తెలుసుకున్న రాగిడి లక్ష్మారెడ్డి వెంటనే వీటన్నిటినీ తక్షణమే పరిష్కరించాలని, పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని, లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాగిడి లక్ష్మారెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మేకల శివారెడ్డి, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటెస్టెడ్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, పోచయ్య గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, వెంకట్ గౌడ్, ముస్తాక్ అహ్మద్, నాచారం డివిజన్ పార్టీ ఇంచార్జ్ మేడలు మల్లికార్జున్ గౌడ్, కడాల యాదగిరి, దర్శనం లక్ష్మయ్య, లక్ష్మయ్య, బి రాములు, హీరలాల్ నాయక్, దర్శనం కృష్ణ, సమ్మయ్య డప్పు గణేష్, కాసుల సతీష్ గౌడ్ శ్రీనివాస్ పంతులు, డాక్టర్ శ్రీనివాస్, రాజు, ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కప్పర సాయి గౌడ్ బాలరాజు గౌడ్, వెంకట్ రెడ్డి, నీరజారెడ్డి, మంజుల, ఉప్పల్ బి బ్లాక్ మైనారిటీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, లక్ష్మి, సన్నీ గౌడ్ అజయ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీఠ

### బీసీ కులవృత్తిదారులకు లక్ష రూపాయల చెక్కులు పంపిణీ పంపిణీ,

### రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,

**జయభేరి, శామీర్పేట్:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన (బీసీ) కులవృత్తిదారులు, చేతివృత్తిదారుల అభ్యున్నతికి, ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని దీనిలో భాగంగా లక్ష రూపాయల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అర్హులైన లబ్ధిదారులకు అందచేసే పథకానికి శ్రీకారం చుట్టారని ఇది ఎంతో సంతోషకరమని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్పేట్ లోని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, బీసీ సంక్షేమాధికారి కేశూరామ్తో కలిసి ప్రభుత్వం బీసీ కులవృత్తిదారులు, చేతివృత్తిదారులకు చేయూతనిచ్చేందుకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం పథకానికి సంబంధించి చెక్కులను యాభై మందికి మంత్రి మల్లారెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బీసీ కులవృత్తులు, చేతివృత్తిదారుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా లక్ష ఆర్థిక సహాయం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని దీనిని సరిగ్గా వినియోగించుకొని వారు చేసే వృత్తికి సంబంధించిన ఆధునిక పనిముట్లు, ముడిసరుకు కొనుగోలు చేసుకొని ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. రాష్ట ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులాల ఆర్థికాభివృద్ధికై అనేక పథకాలు ప్రవేశపెట్టారని అందులో దళితుల కోసం దళితబంధు, గొల్లకుర్మలకై మేకలు, గొర్రెలు అందించడం, మత్స్యకారులకు దూర ప్రాంతాలకు వెళ్ళి వ్యాపారం చేసుకునేలా వ్యాన్లు, ద్విచక్ర వాహనాలతో పాటు పనిముట్లను సైతం అందించారన్నారు. ప్రస్తుతం బీసీలకై లక్ష రూపాయల పథకం ప్రవేశపెట్టారని సీఎం కేసీఆర్ ఎంతో దూరదృష్టితో అందరిని దృష్టిలో ఉంచుకొని ఆర్థికాభ్యున్నతి సాధించేలా పథకాల రూపకల్పన చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుక్షణం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పరితపిస్తుంటారని దేశంలోనే బెస్ట్ సీఎం కేసీఆర్ అని మంత్రి మల్లారెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు, ఉద్ఘాటించారు. ప్రస్తుతం లక్ష రూపాయల చెక్కులను యాభై మందికి అందించడం జరిగిందని వీటిని సరిగ్గా వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని మంత్రి లబ్ధిదారులతో తెలిపారు.

# పెంచిన వేతనాలు ఈ నెల నుంచే అమలు

**జయభేరి, హైదరాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు గుడ్‌న్యూస్ తెలిపింది . కార్మికులకు పెంచిన వేతనాలు ఈ నెల నుంచే అందజేయనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. శనివారం రాజేంద్ర నగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జరిగిన జిల్లా విద్యాశాఖాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు.వేతనాల ను పెంచడం వల్ల ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న 54,201 మంది కుక్‌కమ్ హెల్పర్లకులబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. పెంచిన వేతనాల వల్ల సంవత్సరానికి రూ.108 .40 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాని కి సంబంధించిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని, పర్యవేక్షణ పెంచాలని సూచించారు.పాఠశాల విద్యలో ప్రధానంగా ప్రాథమిక స్థాయిలో చోటు చేసుకున్న అభ్యసన సంక్షోభాన్ని నివారించి తరగతి వారిగా భాషా, గణితాల సామర్థ్యాలను సాధించేందుకు తొలి మెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. తొలిమెట్టును విజయవంతంగా అమలుచేసేందుకు ఈ సంవత్సరం ప్రత్యేకంగా వార్షిక ప్రణాలికను విడుదల చేస్తున్నామని తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఉన్న కనీస సామర్థ్యాలను గుర్తించేందుకు ఈ సంవత్సరం నుంచి ప్రతీ ఏటా స్టేట్ లెవెల్ అచీవ్ మెంట్ సర్వే నిర్వహించనున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సర్వే ఫలితాల ఆధారంగా భవిష్యత్ లో చర్యలు చేపట్టనున్నామని మంత్రి వివరించారు. పదవతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మన ఊరు మన బడి పనులను పూర్తి చేయాలి

మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సబితా ఆదేశాలు జారీ చేశారు. కోటి రూపాయల కన్నా ఎక్కువ వ్యయమయ్యే పనులను పాఠశాల నిర్వహణ కమిటీలకు (ఎస్.ఎం.సి) అప్పగించి పనులను పూర్తి చేయాలన్నారు. పలు జిల్లాల్లో విద్యార్థులకు అందజేయాల్సిన ఏకరూప దుస్తులు అందలేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, మరో వారం రోజుల్లోగా అందజేయకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో ఐదురోజుల పాటు వర్షాలు



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో మరో ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆదివారం, సోమవారాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది.మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు చెప్పింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్...



**జయభేరి, రంగారెడ్డి :**

జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) ప్రతిమా సింగ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ప్రతీక్ జైన్ ను భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో మెదక్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్ గా కొనసాగిన ప్రతిమాసింగ్ ను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ శనివారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

## రూ.12 కోట్ల భూమిని ప్లాట్లు చేసి పేదలకు దానం



**జయభేరి, మేడిపల్లి :**

కోట్ల ఆస్తి ఉన్నా కొంత మంది చిల్లి గవ్వ కూడా దానం చేసేందుకు ఆలోచిస్తారు. హైదరాబాద్‌లో ప్రముఖ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు నల్ల మల్లారెడ్డి తనకున్న రూ. 12 కోట్ల విలువ చేసే భూమిని పేదలకు దానం చేశారు. ఎకరంన్నర భూమిని ప్లాట్లుగా విభజించి, ఇళ్ల స్థలాలుగా చేసి 75 మంది పేదలకు పట్టాలు అందజేశారు. తన కుమార్తె దివ్య పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ సత్కార్యం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం కాచవానిసింగారం పంచాయతీ పరిధిలో నల్ల మల్లారెడ్డికి ఎకరంన్నర భూమి ఉంది. ఈ భూమిని ప్లాట్లుగా విభజించి ఇళ్ల స్థలాలుగా మార్చారు. 75 మంది పేదల పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఇక్కడ ఎకరం రూ. 8 కోట్ల వరకు పలుకుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మల్లారెడ్డి సోదరుడు నరసింహారెడ్డి, కాచవానిసింగారం సర్పంచి కె. వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఫలహార బండి ఊరేగింపు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ అధినేత తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బంగారు బోనాల సందర్భంగా శ్రీ బంగారు మైసమ్మ తల్లి పలహార బండి ఊరేగింపు కార్యక్రమం ఉంది. కాబట్టి మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రజలందరూ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ప్రత్యేకించి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని.. ఈ బోనాల సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి విరజిల్లాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా రాబోయే జనరల్ ఎన్నికలల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని, పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయం మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపురం 5వ డివిజన్ లోని జిల్లా ఉన్నత ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొని... 85మంది విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్ తన సొంత ఖర్చుతో చేయించి పిల్లలకు అందించిన స్థానిక కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్.
జయభేరి, మేడిపల్లి

## పారిశుధ్య కార్మికులకు మార్గదర్శకాలు అమలు




**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక సాధారణ సర్వ సభ్య సమావేశం మేయర్ సామల బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పారిశుధ్య కార్మికులకు 1000 వేతనం పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు అమలు చేసే అంశం మరియు కుక్కల బెడద నుండి రక్షణ కల్పించుటకు వాక్సినేషన్ కొరకు 16,50,000/ కేటాయించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 202324 కొరకు 10 లక్షలు కేటాయించారు. పారిశుధ్య విభాగంలో అవసరమైన సామాగ్రి కొరకు 35 లక్షలు కేటాయించారు. ప్రతి డివిజన్ అభివృద్ధి కొరకు 20 లక్షల చొప్పున కేటాయించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మరమ్మత్తుల గురించి 10 లక్షలు, రా చెరువు వద్ద చట్ పూజ నిర్వహించుటకు 30 లక్షలు, మరో 10 కొత్త క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు 50 లక్షలు నిధులు కేటాయించారు. TSSPDCL వారికి 50 లక్షలు చెల్లింపులు, HMWSSB వారికి నీటి సరఫరా మరియు లీకేజి నిర్వహణ కొరకు 135 లక్షలు కేటాయించారు. 2 కోట్ల ప్రభుత్వ నిధులతో దోబీ ఘాట్ నిర్మాణం కొరకు కౌన్సిల్ అనుమతి కొరకు ముందు ఉంచారు. రాబోయే బోనాల పండుగకు ఆలయాల అలంకరణకు 8 లక్షలు కేటాయించారు. 15వ డివిజన్ కార్మికశాఖామంత్రి చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం లక్ష్మారెడ్డి కాలనీ యందు 24.50 లక్షలతో డ్రైనేజి కొరకు నిధులు కేటాయించారు. మరికొన్ని ఇతర అంశాలను కౌన్సిల్ ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, కమీషనర్ G. వేణు గోపాల రెడ్డి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 73భార్యను హతమార్చిన భర్త




**జయభేరి, సికింద్రాబాద్:**

బోయిన్ పల్లి పి.ఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది... న్యూ బోయిన్పల్లి లోని నూతన్ కాలనీలో భార్యను భర్త హత్య చేసిన ఘటన జరిగింది..భార్యాభర్తల మధ్య తలెత్తిన గొడవ కారణంగా క్షణికావేశంలో భార్య ఝాన్సీ లక్ష్మి పై భర్త సత్యనారాయణ కత్తి తో దాడి చేసి హత్య చేశాడు.. గొడవ జరుగుతున్న తరుణంలో మరో మహిళ కు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.. బంధువుల ఇంటికి వచ్చిన ఝాన్సి లక్ష్మి సత్యనారాయణ లు కుటుంబా కలహాల నేపథ్యంలో ఒకసారి గొడవ తలెత్తగా ఆవేశంతో కత్తితో ఝాన్సీ లక్ష్మీ మెడపై నరకడంతో తీవ్ర రక్త స్రావం కాగా ఆమె అక్కడికక్కడే మరణించింది.. సత్యనారాయణ స్వస్థలం అమలాపురం లాగా ఇతనిపై గతంలో కూడా హత్యా నేరం కింద కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.. అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ బంధువుల ఇంటికి వచ్చి తన భార్యపై కత్తితో దాటకి పాల్పడి హత్య చేశాడు.. ఘటనస్థలికి చేరుకున్న బోయిన్పల్లి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం గాంధీ ఆస్పత్రికి తరలించారు. భార్యను హత్య చేసిన అనంతరం సత్యనారాయణ పారిపోయినట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణ బీజేపీలో రోజురోజుకూ పెరిగిపోతున్న అసంతృప్తుల సంఖ్య

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ బీజేపీలో పెరిగిపోతున్న అసంతృప్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఒక్కొక్కరుగా ఉద్యమకారులు అసంతృప్తికి గురవుతున్నారు. మొన్న చంద్రశేఖర్.. నిన్న రవీంద్రనాయక్.. నేడు జిట్టా బాలకృష్ణారెడ్డి బీజేపీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు మేలు చేసేలా బీజేపీ వ్యవహారం ఉందని జిట్టా ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్తో స్నేహంపై ప్రజలకు క్లారిటీ ఇవ్వకుంటే బీజేపీ పతనం ఖాయమని జిట్టా చెబుతున్నారు. ఎంపీ సీట్లే బీజేపీకి ముఖ్యమని.. అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ హైకమాండ్ లైట్ తీసుకుంటోందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నప్పటికీ.. ఎందుకు సన్నద్ధం కావటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీకి నూతన నాయకత్వం వచ్చినప్పటికీ క్యాడర్‌లో నమ్మకం కుదరటం లేదని తెలుస్తోంది. జిల్లాల్లో బీజేపీ నాయకులు పనిచేసుకొనే వాతావరణం పార్టీలో లేదని అంటున్నారు. తెలంగాణ బీజేపీని వీడే యోచనలో జిట్టాతో పాటు మరికొందరు నేతలు ఉన్నట్టు తెలుస్తోంది.

# ప్రకృతిని కాపాడుకుందాం..
# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**ఐక్యరాజ్యసమితి వేదికగా.. ప్రపంచదేశాలకు భారత పర్యాటక మంత్రి కిషన్ రెడ్డి పిలుపు**
**ఈ దిశగా 'మిషన్ లైఫ్' వంటి కార్యక్రమాలతో.. ప్రత్యేక కార్యాచరణతో భారత ప్రభుత్వం ముందుకెళ్తోందని వెల్లడి. 'మీరు కూడా రండి.. భారతదేశం సాధిస్తున్న ప్రగతిని చూడండి' అని ప్రపంచదేశాలకు కేంద్రమంత్రి ఆహ్వానం**
**సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు 'గోవా రోడ్ మ్యాప్' ఆధారంగా అంతా కలిసి పనిచేద్దామని సూచన. పర్యాటక రంగాభివృద్ధికి భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. నేడు టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాల ఎజెండా నిర్దేశించడంతోపాటు ఈ సమావేశాలను ముందుండి నడిపామన్న కేంద్ర పర్యాటక మంత్రి**



**జయభేరి, న్యూయార్క్ :**

ప్రకృతిని కాపాడుకుంటూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పరస్పర సమన్వయంతో.. ముందుకెళ్లినపుడే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి చేరుకోవచ్చని.. భారత పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకోసం ప్రపంచదేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పనిచేద్దామని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఆర్థిక ప్రగతి, సామాజిక, పర్యావరణ సుస్థిరత అంశంపై న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశంలో భారతదేశం తరపున పాల్గొనడం గర్వంగా ఉందన్న కిషన్ రెడ్డి.. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో గత దశాబ్ద కాలంగా ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థిరత్వమే ప్రధాన ఎజెండాగా చేపట్టిన పాలసీలు, ప్రాధాన్యతలతో భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు.

గత పదేళ్లుగా పర్యావరణ సుస్థిరత కోసం మోదీ సర్కారు చేస్తున్న కృషి కారణంగా.. నేడు టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలకు ఎజెండా నిర్దేశించడంతోపాటు ముందుండి విజయవంతంగా నడిపామని కేంద్ర పర్యాటక మంత్రి వివరించారు. జీ20 ప్రెసిడెన్సీ ద్వారా పర్యాటక వర్కింగ్ గ్రూపు సమావేశాల నిర్వహణతోపాటుగా గోవాలో గత నెలలో జరిగిన జీ20 సభ్యదేశాలు, ఆతిథ్య దేశాల పర్యాటక మంత్రుల సమావేశంలో ఏకగ్రీవంగా 'గోవా రోడ్ మ్యాప్'కు ఆమోదం తెలిపిన విషయాన్నీ కిషన్ రెడ్డి ప్రస్తావించారు. ఈ గోవా రోడ్ మ్యాప్‌లో.. గ్రీన్ టూరిజం (సుస్థిర, బాధ్యతాయుతమైన, హరిత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా సరైన ఫలితాలను సాధించడం), డిజిటలైజేషన్ (పర్యాటక రంగంలో సుస్థిరత, సమగ్రతను సాధించేందుకు డిజిటలైజేషన్ ద్వారా ఓ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటుచేసుకోవడం), స్కిల్స్ (యువత నైపుణ్యాలకు పదును పెడుతూ పర్యాటక రంగంలో ఉపాధి, వ్యాపారసామర్థ్యాన్ని పెంచేలా చర్యలు), టూరిజం MSMEs (పర్యాటక రంగంలోని MSME లకు, స్టార్టప్‌లకు, ప్రైవేటు రంగానికి సరైన ప్రోత్సాహాన్ని అందిస్తూ.. సృజనాత్మకతకు పెద్దపీట వేయడం), డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ (గమ్యస్థానాల్లో అవసరమైన నిర్వహణ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించడంపై పునరాలోచన తద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు సమగ్రమైన విధానంతో ముందుకెళ్లడం) అనే ఐదు కీలకమైన అంశాలపై ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. గోవా రోడ్ మ్యాప్ ద్వారా.. ప్రత్యక్షంగా, సానుకూలంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా అడుగులు పడ్డాయన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి ఆలోచనల మేరకు.. ఘనమైన భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం కేంద్రంగా పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలికవసతుల కల్పనతో ముందుకెళ్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతోపాటు, వారసత్వాన్ని కాపాడుకునేందుకు.. వివిధ దేశాలతో కలిపి థీమ్ బేస్డ్.. బుద్దిస్ట్ సర్క్యూట్, రామాయణ సర్క్యూట్, హిమాలయన్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్ మొదలైన వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భారత ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ పర్యాటక విధానం ముసాయిదాలో ఇలాంటి వాటికి సరైన ప్రాధాన్యత కల్పించామన్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత భారత్‌తోపాటు ప్రపంచ పర్యాటకానికి కూడా ఎంతో సానుకూల ఫలితాలను అందిస్తుందన్నారు.

ప్రకృతితో అనుసంధానమైన జీవన విధానం వంటివి భారతదేశంలో పర్యాటకాభివృద్ధికి సానుకూలమైన అంశాలన్నారు. భారతదేశ సంప్రదాయ వైద్యమైన ఆయుర్వేద, యోగ, నేచురోపతి వంటివన్నీ.. ప్రకృతితో మమేకమైన జీవించాలన్న ఆలోచనను ప్రతిబింబిస్తాయని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. 'ప్రపంచమంతా ఒకే కుటుంబం' అనే భారతీయ జీవన విధానాన్ని దృష్టిలో ఉంచుకుని.. రానున్న రోజుల్లో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ దిశగా మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే.. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా జీవనవిధానాన్ని మార్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తుచేసే ఉద్దేశంతో.. మిషన్ లైఫ్ (LiFE - లైఫ్‌స్టయిల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) ను ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేసిన భారత పర్యాటక మంత్రి.. ప్రజలతోపాటు పర్యాటకులు కూడా చిన్న ఆలోచనలు, చిన్న మార్పుల ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావొచ్చన్నారు. పర్యావరణ స్పృహతోపాటు పర్యాటకానికి సరైన గుర్తింపును తీసుకొచ్చే లక్ష్యంతో పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో.. 'యువ టూరిజం క్లబ్'లను ఏర్పాటుచేశామన్నారు. తర్వాతి తర్వాతమైన భారతపౌరుల్లో పర్యాటక, పర్యావరణ స్పృహను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ క్లబ్స్ ద్వారా సానుకూల ఫలితాలు కనబడుతున్నాయన్నారు.2030 నాటికి పూర్తిచేసేలా నిర్దేశించుకున్న సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఇప్పటివరకు సాధించిన ప్రగతిని కూడా ఈ సమావేశంలో సమీక్షించారు. పర్యాటక రంగ సుస్థిరత, సమగ్రత లక్ష్యాల ప్రాధాన్యతతో భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసేందుకు 'మీరంతా భారత్ కు రండి' అని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వారిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు సాబా కొరోశీ, ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలి అధ్యక్షురాలు లాషెజరా స్టోయేవాతో పాటుగా.. వివిధ దేశాల పర్యాటక మంత్రులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ప్రపంచ పర్యాటక రంగ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



### ఇన్నాళ్ళు ఒక లెక్క ఇప్పటినుండి మరో లేక్క...
## బీసీ గర్జనకు రెడీ అవుతోన్న కాంగ్రెస్ పార్టీ

**జయభేరి, హైదరాబాద్ :**

కాంగ్రెస్ పార్టీ బీసీ గర్జనకు రెడీ అవుతోంది. ఆగష్టునెలలో బీసీ గర్జన నిర్వహించాలని దానికి ప్రియాంక గాంధి లేదా రాహుల్ గాంధీని పిలిపించాలని ఆలోచిస్తున్నది. ఇదే విషయమై పార్టీలోని బీసీ నేతలంతా సమావేశమయ్యారు. గర్జనను నిర్వహించాలి కానీ ఎక్కడ నిర్వహించాలనే విషయాన్ని మాత్రం ఇంకా డిసైడ్ చేయలేదు. ఇదే విషయమై సీనియర్ నేత వీహెచ్ మాట్లాడుతు కాంగ్రెస్ ను ఒక్కపటి పార్టీలాగ చూడద్దని విజ్ఞప్తిచేశారు.ఇన్నాళ్ళు ఒక లెక్క ఇప్పటినుండి మరో లేక్క అన్నట్లుగా సినిమా డైలాగు చెప్పారు. ఇన్నాళ్ళూ ఒకలెక్క ఇప్పటినుండి మరో లెక్కంటే కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం ముందు తర్వాత అన్నట్లుగా ఉంది వీహెచ్ డైలాగు.బీసీ గర్జన విషయమై హనుమకొండలోని పార్టీ ఆఫీసులో నేతలు సుదీర్ఘ సమావేశమే నిర్ణయించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే బీసీలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను అధిష్టానానికి కూడా చెప్పినట్లు వీహెచ్ అన్నారు.సీనియర్ల లెక్క ఏమిటంటే 119 నియోజకవర్గాల్లో కనీసం 45 సీట్లు బీసీలకు కేటాయించాలట. ఎందుకంటే 70 నియోజకవర్గాల్లో గెలుపోటములను డిసైడ్ చేసే సత్తా బీసీలకు ఉందంటున్నారు. 70 నియోజకవర్గాల్లో గెలుపోటములను డిసైడ్ చేసే సత్తా ఉన్నపుడు అందులో సగం అంటే 45 నియోజకవర్గాలను బీసీలకు కేటాయించమని డిమాండ్ చేయటంలో తప్పులేదంటున్నారు.కాంగ్రెస్ అంటే రెడ్ల పార్టీ అనే ముద్రను చెరిపేసి కాంగ్రెస్ అంటే రెడ్లదే కాదని బీసీలది కూడా అని జనాలతో అనిపించుకోవాలన్నదే తమ కోరికని బీసీ నేతలంటున్నారు.తెలంగాణాలో బీసీల్లో చాలా ఉపకులాలున్నప్పటికీ ప్రధానంగా గౌడ్లు యాదవులదే కీలకపాత్రగా సాగుతోంది. ఏ పార్టీని తీసుకున్నా పై రెండు సామాజికవర్గాలదే ఆధిపత్యంగా ఉంది. అందుకనే మిగిలిన ఉపకులాలకు కూడా ప్రాధాన్యత కల్పించాలని బీసీనేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇటు ఖమ్మంలో మొదలుపెడితే అటు ఆదిలాబాద్ జిల్లా వరకు బీసీలు లేని జిల్లాయే లేదంటున్నారు. బీసీ నేతల వరస చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో కొట్లాడైనా తమకు దక్కాల్సిన టికెట్లను దక్కించుకునేట్లే కనిపిస్తున్నారు.

# వర్గీకరణకు చొరవ తీసుకోవాలి : మంద కృష్ణ మాదిగ

**జయభేరి, సికింద్రాబాద్ :**

పార్సిగుట్టలోని ఏమర్పీఎస్ జాతీయ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడారు. మూడు నెలలుగా దక్షిణాది రాష్ట్రాలలో తిరగడం జరిగింది. వరంగల్ లో ప్రధాని మోదీని కలవడం జరిగింది. వర్గీకరణకు ఏ మాత్రం అనుకూలంగా ఉన్న వర్షాకాల సమావేశంలో చట్ట బద్రత కల్పించాలని ప్రధానికి విజ్ఞప్తి చేసాం. సామాన్య కార్యకర్త నుండి ప్రధాని వరకు వర్గీకరణకు అనుకూలమని చెబుతున్నారు. కానీ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టడం లేదు. 2013లో హైదరాబాద్ కు వచ్చినప్పుడు ప్రధాని అభ్యర్తిగా వర్గీకరణకు అనుకూలంగా హామీనిచ్చారు. సాక్షులు వెంకయ్య నాయుడు, దత్తాత్రేయ, కిషన్ రెడ్డి. 2016లో పార్లమెంట్ సమావేశంలో వెంకయ్యనాయుడు ప్రధాని మోదికి వర్గీకరణ ఆవశ్యకతను వివరించడం జరిగింది. వరంగల్ కు వచ్చిన సందర్భంగా ప్రధాని మోదీని కలవడం జరిగిందనిఅన్నారు.

వర్గీకరణ పట్ల పూర్తి అవగాహణ ఉందని, వర్గీకరణ చేస్తామని మూడవసారి హామినివ్వడం జరిగింది. సాక్షిగా బీజేపీ నూతన అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఉన్నారు. మూడు సార్లు కిషన్ రెడ్డి సాక్షిగా ఉన్నారు. ఇంకా జాప్యం జరిగితే బీజేపీ మీద నమ్మకం పెట్టుకున్న మాదిగలు బీజేపీ ని విశ్వసించారు. దక్షిణాది రాష్ట్రాలలో మాదిగల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. దళిత ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కును కోల్పోతుంది. విశ్వరూపం మహా సభను హైదరాబాద్ లో నిర్వహించి మా బలాన్ని ప్రదర్శిస్తాం. సభకు ముందు బిల్లు పెట్టక పోతే బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం చేస్తాం. బిల్లును ప్రవేశ పెట్టె విధంగా బాధ్యతను కిషన్ రెడ్డి తీసుకోవాలి. లేదంటే కిషన్ రెడ్డి ఇంటి ముందు నుండే పోరాటాలకు శ్రీకారం చూడతామని అన్నారు. మోసం చేసిన వారిని వదిలి పెట్టం. వర్గీకరణ కు అనుకూలంగా ఉన్నట్లైతే కాంగ్రెస్ కూడా చొరవ తీసుకోవాలి. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జాతీయధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీలచేత ఒప్పించాలి. మాటలతో కాకుండా చేతలతో ప్రజలకు నమ్మకం కల్పించాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను డిమాండ్ చేశారు. కేంద్రం వద్దకు అఖిల పక్షాన్ని తీసుకు పోవాల్సిన బాధ్యత బీఆరెస్ పైన ఉంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా ఢిల్లీకి తీసుకువెళ్లారు. జగన్ కూడా అందుకనుకులంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# 50గంజాయి రవాణాపై లోకేష్ గవర్నర్ కు ఫిర్యాదు

**జయభేరి, విజయవాడ :**

ఏపీలో వ్యవస్థీకృతంగా సాగుతున్న గంజాయి సాగు, రవాణా గురించి గవర్నర్‌కు నారా లోకేష్ ఫిర్యాదు చేశారు. సుమారు అరగంట సేపు గవర్నర్ అబ్దుల్ నజీర్ తో లోకేష్ సమావేశం అయ్యారు. దేశంలో ఎక్కడా గంజాయి దొరికినా మెడిన్ ఏపీ అనే అంటున్నారని.. పాదయాత్రలో గంజాయి వినియోగం వల్ల నాశనమైన కుటుంబాల వ్యధలు తన దృష్టికి వచ్చాయని గవర్నర్ తెలిపారు. ఏపీలో ఎక్కడ ఏ ఘటన జరిగినా దానికి కారణం గంజాయి మత్తేనన్నారు. సీఎం జగన్ నివాసానికి సమీపంలో జరిగిన ఘటనలకు గంజాయి మత్తే కారణమని గుర్తుచేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి మత్తులోనే తన డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపేశాడని.. ఉడ్తా పంజాబ్ సినిమా తరహాలో ఇప్పుడు ఉడ్తా ఏపీ అంటున్నారని విమర్శించారుఇన్ని ఘటనలకు గంజాయి కారణంగా ఉంటే.. సీఎం జగన్ డీజీపీని పిలిచి కనీసం వివరాలు కూడా అడగలేదన్నారు. ఆర్జీవీ తీసే సినిమాపై రివ్యూ చేయడానికి జగనుకు సమయం ఉంది కానీ.. గంజాయి నివారణకు చర్యలు తీసుకోవడానికి లేదా..? అని లోకేష్ ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతల సహకారంతోనే గంజాయి వినియోగం పెరుగుతోందన్నారు. పోలీస్ వ్యవస్థ అంత కఠినంగా ఉంటే గంజాయి కారణంగా ఘటనలు ఎందుకు జరుగుతున్నాయని.. ప్రశ్నించారు. ఏపీలో క్రైమ్ రేట్ పెరగడానికి గంజాయే కారణమని.. సీఎం ఇంటి సమీపంలో పార్క్ చేసిన వాహనాలను గంజాయి మత్తులో తగులబెట్టేస్తున్నారని గుర్తు చేశారు.



చిన్న పిల్లలకు గంజాయి అలవాటు చేస్తున్నారు... తర్వాత ఆ పిల్లలనే డీలర్లుగా మారుస్తున్నారని ఆరోపించారు. 202122 సంవత్సరంలో 18 వేల కేజీలకు పైగా గంజాయిని పట్టుకున్నట్టు లెక్కలు చెబుతున్నాయన్నారు. రెండు వేల కిలో మీటర్ల పాదయాత్ర చేశాక.. గంజాయి ఎంత విచ్చలవిడిగా దొరుకుతుందో అర్థమైందన్నారు. ఈ విషయాలన్నీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని మీడియాకు లోకేష్ తెలిపారు. తన పాదయాత్ర సందర్భంగా వైసీపీ నేతలు కించపరిచే విధంగా ఫ్లెక్సీలు పెడుతున్నారు..టీడీపీ నేతలపై భౌతిక దాడులకూ పాల్పడుతున్నారన్నారు. వైసీపీ నేతలు మా మీద దాడులు చేస్తున్నారు.. వాళ్ల ఫ్లెక్సీలకు సీఐ స్థాయి అధికారులతో భద్రత కల్పిస్తున్నారని ఆరోపించారు.

రాజ్యాంగానికి లోబడే వలంటీర్లైనా ఎవరైనా పని చేయాల్సిందేనని.. ప్రభుత్వం దగ్గర ఇప్పటికే సమాచారం ఉందని.... మళ్లీ వలంటీర్లు వ్యక్తిగత సమాచారం సేకరించాల్సిన అవసరమేముందని లోకేష్ ప్రశ్నించారు. వలంటీర్లను రాజకీయ కార్యకలాపాలకు వాడకూడదని.. స్పష్టం చేశారు. ప్రభుత్వ ఖజానా నుంచి వలంటీర్లకు వేతనం ఇస్తున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. వలంటీర్ల వ్యవస్థ రాజ్యాంగేతర వ్యవస్థగా మారకూడదనేది మా పార్టీ విధానం... ఉన్న వ్యవస్థలతో సమన్వయం చేసుకుని వలంటీర్ తరహా వ్యవస్థ ఉండాలనేదే మా విధానమని స్పష్టం చేశారు. ముందస్తు ఎన్నికల గురించి సజ్జలనే అడగాలని లోకేష్ మీడియాకు సూచించారు. ముందస్తుకు వెళ్లాలంటే ముందుగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


## లైంగిక వేదింపులు 10సెకన్లు నేరం కాదు...

# కోర్టు తీర్పుపై నెటిజన్ల ఫైర్!

**జయభేరి, న్యూ ఢిల్లీ :**

విద్యార్థినిపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో ఇటలీలోని ఓ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రస్తుతం వైరల్ గా మారింది. లైంగిక వేధింపుల కేసులలో అనుమతి లేకుండా ఇతరుల సున్నిత భాగాలను తాకిన సమయంలో... "టైం" అని పరిగణలోకి తీసుకున్న విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. వివరాల్లోకి వెళ్తే... రోమ్ కు చెందిన ఓ 17 ఏళ్ల విద్యార్థిని స్థానిక ప్రైవేటు స్కూల్లో చదువుతోంది. ఈ స్కూల్లో కేర్ టేకర్ గా పని చేస్తున్న 66 ఏళ్ల ఆంటోనియో అవోలా తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గతేడాది ఏప్రిల్ లో ఫిర్యాదు చేసింది.ఆ రోజు తాను స్నేహితురాలితో కలిసి స్కూల్లో మెట్లెక్కుతుండగా.. కేర్ టేకర్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు పేర్కొంది. ఆ సమయంలో అతడు తన పిరుదులను తాకడం లోదుస్తులను లాగడం చేశాడని కోర్టుకు తెలిపింది. ఈ సమయంలో తాను సీరియస్ గా చూడటంతో.. జోక్ చేశానని చెప్పాడని తెలిపింది.దీంతో పోలీసులు ఆంటోనియోపై కేసు నమోదు చేసిన స్థానిక కోర్టులో విచారణ నిమిత్తం హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని తాను తాకడం నిజమేనని అంగికరించిన ఆంటోనియో... తాను సరదాగానే అలా చేశానని కోర్టుకు తెలిపాడు. అయితే వాదోపవాదాలు విన్న న్యాయస్థానం తాజాగా తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి."కామవాంఛతో ఈ పనిచేయలేదని కేవలం సరదాగా చేసినట్లు నిందితుడు చెప్పిన వాదనను మేం అంగీకరిస్తున్నాం. అంతేగాక.. బాలికను అతడు కేవలం 5 నుంచి 10 సెకన్ల లోపు మాత్రమే తాకాడు కాబట్టి.. దీన్ని నేరంగా పరిగణించడం అనాలోచితమే అవుతుంది" అని వ్యాఖ్యానించిన కోర్టు ఈ కేసును కొట్టివేసింది.

దీంతో సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ గా మారింది. తీర్పు వచ్చినప్పటి నుండి #10secondi హ్యాష్ ట్యాగ్ తో పాటు ఇటలీలోని ఇన్ స్టాగ్రామ్ టిక్ టాక్ లో 10 సెకన్ల పాటు తమ శరీర భాగాలను తాకుకుంటూ పెడుతున్న వీడియోలు ట్రెండ్ అవుతున్నాయి. అయితే ఈ విషయంపై ముందుగా నటుడు పాలో కామిల్లి పోస్ట్ చేశారట. అప్పటినుంచి వేలాది మంది దీనిని అనుసరించారని తెలుస్తుంది. ఇదే



సమయంలో ఇన్ స్టా లో 29.4 మిలియన్ల మంది ఫాలోవర్స్ ని కలిగి ఉన్న ఇటలీ అత్యంత ప్రసిద్ధ ప్రభావశీలి చియారా ఫెరాగ్ని మరొక వీడియోను రీపోస్ట్ చేసారట.

ఈ సందర్భంగా... పోస్ట్ చేస్తున్న ట్వీట్లు వైరల్ అవుతున్నాయి. "మగవాళ్ళకి ఆడవాళ్ళ శరీరాలను తాకే హక్కు ఒక్క సెకను కూడా లేదు. కాకపోతే 5 నుంచి 10 సెకన్లు మాత్రం ఉండనివ్వండి" అని ఒకరు ట్వీట్ చేశారు."కేర్ టేకర్ ను నిర్దోషిగా ప్రకటిస్తూ న్యాయమూర్తులు తీసుకున్న నిర్ణయం ఇటాలియన్ సమాజంలో లైంగిక వేధింపులు ఎంత సాధారణీకరించబడిందో చూపిస్తుంది" అని మరో ట్వీట్!"అతను పిరుదులు తాకాడు.. తర్వాత నన్ను పైకి లాగాడు.. నాకు ఇది ఒక జోక్ కాదు. ఒక వృద్ధుడు టీనేజ్ అమ్మాయిలతో జోక్ చేసే పద్ధతి ఇది కాదు" అని ఇంకో ట్వీట్!

# వైసీపీ హయాంలో ఇక రాజధాని లేనట్లేనా?

**జయభేరి, అమరావతి :**

2014లో తెలంగాణ విడిపోయిన తర్వాత నవ్యాంధ్ర ప్రదేశ్‌కు ఇప్పటివరకు రాజధాని లేకపోవడం నిజంగా విచారకరం అనే చెప్పాలి. 2014 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి సీఎం చంద్రబాబు అన్ని విధాలుగా ఆలోచించి అన్ని ప్రాంతాల వారికి సమదూరంలో ఉండేలా విజయవాడగుంటూరు మధ్యలో అమరావతిని రాజధానిగా ప్రకటించారు. అమరావతికి అప్పటి ప్రధాన ప్రతిపక్షం వైసీపీకి కూడా మద్దతు పలికింది. ఆ సమయంలో మూడు పంటలు పండే భూములను రాజధానికి ఇచ్చేందుకు తొలుత రైతులు ఒప్పుకోకపోయినా చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్ గురించి వివరించారు. ఆ విధంగా వారిని ఒప్పించి భూసేకరణ చేపట్టారు. సింగపూర్ తరహాలో అమరావతిని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ మేరకు నిపుణులతో చర్చించి నిధులు సేకరించి రాజధానిలో పెద్ద ఎత్తున కట్టడాలకు ప్లాన్ చేశారు.అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని విషయంలో యూ టర్న్ తీసుకుంది. ఏపీకి మూడు రాజధానులు అని చెప్తూనే పాలన రాజధానిగా విశాఖను తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అయితే అప్పటికే అమరావతికి భూములు ఇచ్చిన రైతులు వైసీపీ సర్కారుపై తిరగబడ్డారు. కోర్టులో కేసులు వేశారు. అమరావతినే రాజధానిగా అమలు చేయాలంటూ మహాపాదయాత్ర కూడా చేపట్టారు. ఈ నేపథ్యంలో మూడు రాజధానుల వివాదం ఏపీ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టుకు కూడా చేరింది. రాజధానిపై వైసీపీ వైఖరిని హైకోర్టు తప్పుబట్టింది. వైసీపీ సర్కారు ఆదేశాలపై స్టే విధించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది.ఇటీవల వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు వాద, ప్రతివాదనలను పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబరుకు వాయిదా వేసింది. అయితే గత రెండేళ్లుగా విశాఖ నుంచి పాలనను ప్రారంభిస్తామని వైసీపీ చెప్తూనే వచ్చింది. కానీ కోర్టులో కేసులు నడుస్తుండటంతో వైసీపీ కూడా విశాఖ నుంచి పాలన అందించే విషయాన్ని వాయిదాలు వేస్తూ వస్తోంది. ఈ ఏడాది దసరా నుంచి విశాఖ నుంచి సీఎం జగన్ పాలన ప్రారంభిస్తారని ఇటీవల వైసీపీ నేతలు ప్రకటించారు.



అయితే ప్రస్తుతం సుప్రీంకోర్టు రాజధాని విచారణను డిసెంబర్ వరకు వాయిదా వేయడంతో మరోసారి వైసీపీకి చుక్కెదురైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పండగ వచ్చిన ప్రతిసారి రాజధాని విషయంపై వైసీపీ సర్కారు మాయమాటలను చెప్తుందని ప్రజలు భావిస్తున్నారు.కాగా ముందస్తు ఎన్నికలకు వైసీపీ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుత వైసీపీ హయాంలో రాజధాని లేనట్లేనని పలువురు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ డిసెంబరు నాటికి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించినా అప్పటికప్పుడు రాజధాని నుంచి పాలన ప్రారంభించడం సులువైన విషయం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అసలు సుప్రీంకోర్టు తీర్పు ఎన్నికల ముందు వస్తుందా? రాదా? అన్న విషయం ప్రస్తుతం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే కోస్తా జిల్లాల్లో రాజధాని విషయంలో ప్రజల్లో ప్రభుత్వం వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉంది. అటు ఉత్తరాంధ్ర, రాయలసీమల్లోనూ వైసీపీకి అనుకూల పరిస్థితి కనిపించడం లేదు. ఆ పార్టీ కావాలనే ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. మొత్తంగా చూస్తే రాజధాని విషయంలో వైసీపీ సుడిగండంలో చిక్కుకుందని రాజకీయ విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు.



## ఆర్ఆర్ఆర్ తరహాలో చీతాను కట్టేశాడు

**జయభేరి, బెంగళూరు :**

కర్ణాటకలో హసన్ జిల్లాలోని బగివలు గ్రామంలో ఓ యువకుడు ఊహకు కూడా అందని సాహసం చేశాడు. తనపై అటాక్ చేసిన చీతాతో పోరాడాడు. చివరకు దాన్ని పట్టుకుని కాళ్లు కట్టేసి బైక్‌పైనే తీసుకెళ్లి ఫారెస్ట్ అధికారులకు అప్పగించాడు. చిరుత కనిపిస్తేనే గడగడ వణికిపోతాం. ఈ యువకుడు మాత్రం వెనక్కి తగ్గకుండా చీతాతోనే తలపడ్డాడు. ఆహారం కోసం వచ్చి దాడి చేసిన చీతాను ఎలాంటి ఆయుధాలు లేకుండానే కట్టేశాడు. కర్ణాటకలో ఈ మధ్య కాలంలో వన్య మృగాలు జనావాసాల్లోకి వస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. అడవులు అంతరించిపోతుండటం వల్ల ఆహారం కోసం ఊళ్లలోకి వస్తున్నాయి. ముఖ్యంగా బగివలు గ్రామంలో ఈ ఆందోళన ఎక్కువగా ఉంటోంది. 35 ఏళ్లు ముత్తు తన పొలం పనులకు వెళ్తుండగా చిరుత కంట పడింది. ఉన్నట్టుండి దాడి చేయడం మొదలు పెట్టింది. ముందు కాస్త భయపడినా ఆ తరవాత తానూ ఎదురు దాడికి దిగాడు. ఆ సమయంలో చేతిలో కనీసం కర్ర కూడా లేదు. చాలా సేపు అలానే పోరాటం చేశాడు. ఈ క్రమంలో గాయపడ్డాడు. రక్తమోడుతున్నా పోరాటం ఆపలేదు. పొలం పనుల కోసం తన బైక్‌కి ఓ తాడు కట్టుకుని తీసుకొచ్చాడు. వెంటనే ఆ తాడుని అందుకున్నాడు. ఒక్కసారిగా చీతా దూకింది. చాలా ఒడుపుగా దాన్ని పట్టుకుని తాడుతో నాలుగు కాళ్లు కట్టేశాడు. ఆ తరవాత దాన్ని తీసుకొచ్చి బైక్ బ్యాక్‌సీట్‌పై పెట్టాడు. అలాగే ఊళ్లోకి వెళ్లాడు. అక్కడి వాళ్లంతా ముత్తుని చూసి ఆశ్చర్యపోయారు. తన ధైర్యానికి మెచ్చుకున్నారు. "రియల్ హీరో" అని ఆకాశానికెత్తేశారు. చిరుతను గాయపరచకుండానే జాగ్రత్తగా పట్టుకుని అటవీ అధికారులకు అప్పగించాడు. ప్రస్తుతానికి దానికి చికిత్స అందిస్తున్నారు. కొన్ని రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచాక అడవిలోకి వదులుతామని అధికారులు వెల్లడించారు. 9 నెలల ఈ ఆడ చీతా చాలా రోజులుగా ఏమీ తినలేదని, అందుకే చాలా వీక్‌గా కనిపిస్తోందని వివరించారు.

## దుబ్బాక అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు



**జయభేరి, సిద్దిపేట :**

దుబ్బాక అభివృద్ధి విషయంలో కొందరు నాయకులు అడుగడుగునా ఆటంకాలు కల్పించడం బాధాకరమని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 2016లో సీఎం దుబ్బాకకు వచ్చినప్పుడు ఫైర్ స్టేషన్ కొరకు ఒక ఎకరం భూమి రైతు ఇస్తే ఇంతవరకు ఎలాంటి నిర్మాణం లేదని ఆవేదన చెందారు. సాక్షాత్తు సీఎం చెప్పిన మున్సిపల్ భవనానికి కూడా అతీగతీ లేదంటే అర్థం వీరి కపట ప్రేమ అర్థం చేసుకోవచ్చన్నారు. గజ్వేల్, సిద్దిపేటలో ఆగమేఘాల మీద భవనాలు నిర్మించారని.. దుబ్బాకలో ఎందుకు నిర్మించరని ప్రశ్నించారు. సిద్దిపేటలో విపంచి, గజ్వేల్‌లో మహంతి ఆడిటోరియం ఎట్లా పూర్తి చేశారు?.. దుబ్బాకలో ఎందుకు చేయడం లేదని నిలదీశారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు వచ్చి 16 నెలలు గడిచినా ఎలాంటి టౌన్ అభివృద్ధి చేస్తలేరు.. చేయనిస్తలేరని అన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఐఓసీ భవనాలు పూర్తి అయిన దుబ్బాకలో ఇంకా కాలేదన్నారు. ప్రతి పక్షాలు ఉన్న చోట ఒక న్యాయం పాలక పక్షం ఉన్న చోట ఒక న్యాయం దురదృష్టకరమన్నారు.

## మా ప్లాట్లు ఏవో మాకు చూపించి ఇవ్వండి

**జయభేరి, కౌతాళం**

మండలంలో మా ప్లాట్లు ఏవో మాకు చూపించి ఇవ్వాలని స్థలాలు కబ్జాకు గురి కాకుండా మా ప్లాట్లు ఆదుకొని మాకు ఇవ్వాలని ఎరిగెరి గ్రామ వాస్తవ్యులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట డిప్యూటీ తహసిల్దార్ రమేష్ రెడ్డి కు విన్నవించుకున్నారు. వివరాలకు వెళితే వారు మాట్లాడుతూ... కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలోని సర్వే నంబర్ 253.. సదరు సర్వే నంబర్లో 9.6 ఎకరాలలో 2006 వ సంవత్సరంలో దాదాపు 300 మందికి ఒక్కొక్కరికి 0.165 సెంట్ల ప్రకారం పట్టాలు ఇవ్వడం జరిగినది. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల వలన మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు మా స్థలాలను కరెక్టుగా ఎవరిది వారికి చూపించకపోవడం వలన మేము అక్కడ ఇల్లులు నిర్మించుకోలేకపోయాము. అలాంటి ఈ భూమిలో అధికార పార్టీ నాయకులు అండతో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు వచ్చి ప్రోక్లైన్ తో చదును చేసి ప్లాట్లు వేసి అమ్మకానికి పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి రెవెన్యూ అధికారులు మా గ్రామ ప్రజలకు సంబంధించిన ప్లాట్లు అన్ని పేదలందరికీ న్యాయం చేయాలని విన్నవించుకున్నారు అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సదరు ప్లాట్ స్థలాలు ఉన్నవారు మరియు తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి రామలింగ ,ఎరిగేరి బసవరాజు ,కోళ్ల ఫారం శ్రీరాములు ,రమేష్, అంజి, వడ్డే రంగస్వామి, రమేష్ ,వీరేష్ ,ఈరన్న తదితరులు ఉన్నారు.

## మాతశిశు కేంద్రాన్ని తనిఖీ చేసిన మంత్రి

**జయభేరి, జగిత్యాల :**

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు శనివారం నాడు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. రోగులను కలిసి వైద్యం ఏ విధంగా అందుతుందని ఆరా తీసారు. మాత శిశు కేంద్రంలో సూపరిండెంట్ రాములు లేకపోవడంతో మంతరి అసహనం వ్యక్తం చేసారు. ఆస్పత్రిలో సిబ్బంది సరిగా లేకపోవడంతో డ్యూటీ టైం లో ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు.

ప్రభాత
jayabheridaily.com
జయభేరి

## బైక్ పై స్టంట్ చేశాను.. పోలీసులు పట్టేసుకున్నారు

**జయభేరి, హైదరాబాద్ :** ఇటీవల కేబుల్ బ్రిడ్జ్ పై బైక్తో స్టంట్స్ చేసిన యువకుడిని పోలీసులు పట్టుకుని, కౌన్సెలింగ్ ఇచ్చారు. 'నేను స్టంట్స్ చేయడంతో పోలీసులు బైక్కు చలానా వేశారు. కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకపై అలా చేయను. మీరు కూడా ఇలాంటివి చేయకండి' అని అతడు చెప్పిన వీడియోను సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు షేర్ చేశారు. స్టంట్స్ చేస్తే తమ సిసి కెమెరాలు పట్టేస్తాయని, ఇలాంటి చర్యలకు పాల్పడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని పోలీసులు సూచించారు.

## పశువైద్య కళాశాలలో అధ్యాపకుల ధర్నా

**జయభేరి, రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పశువైద్య కళాశాలలో మూడవరోజు లంచ్ టైంలో అధ్యాపకులు ధర్నా నిర్వహించారు. రాజేంద్రనగర్ పశు వైద్య విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్లను నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారని, కుల వివక్ష పూరిత బదిలీలను రద్దు చేసేంతవరకు నిరసన కొనసాగిస్తామని అధ్యాపకులు తెలపగా ఇప్పటివరకు ఈ ఘటనపై కాలేజీ అసోసియేట్ డిన్ స్పందించలేదు.

## మైనారిటీల హక్కులను కాలరాయడానికి యూనిఫాం సివిల్ కోడ్

**జయభేరి, మదనపల్లె:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మైనారిటీల అభిప్రాయ సేకరణ చేయకుండా మైనార్టీల హక్కులను కాలరాయడానికి యూనిఫాం సివిల్ కోడ్ చట్టాన్ని తీసుకొస్తోందని బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల గౌతం పేర్కొన్నారు. నేడు మదనపల్లె బిఎస్పి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ వాస్తవానికి యూనిఫాం సివిల్ కోడ్ లో మతానికి సంబంధించి కొన్ని మంచి అంశాలు, కొన్ని ఇబ్బందికర అంశాలు ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో చర్చించి ఏవి అనుకూలమో అవి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థిపై దాడి.. తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలింపు

**జయభేరి, మదనపల్లె :** వాల్మీకిపురంలో రాత్రి ఓ విద్యార్థిపై జరిగిన హత్యాయత్నం కలకలం రేపింది. తంబళ్లపల్లి మండలం ముద్దలదొడ్డికి చెందిన డిగ్రీ విద్యార్థి రవిని బర్తడేపార్టీ పేరుతో కొంతమంది వాల్మీకిపురం తీసుకెళ్లి రైలు పట్టాలపై హత్యాయత్నానికి ప్రయత్నించారు. మాట్లాడలేని స్థితిలో ఉన్న రవిని వాల్మీకిపురం పోలీసులు అక్కడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని మెరుగైన చికిత్స కోసం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జియాగూడ పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఘటాల ఊరేగింపు

**జయభేరి, హైదరాబాద్ :** ఆషాఢమాస అమ్మవారి బోనాల ఉత్సవాలలో భాగంగా జియాగూడ ఇందిరానగర్ లోని చారిత్రక నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయంలో ఒగ్గు కళాకారులచే మైలపోల్ పూజ, గంగతెప్ప పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఏ రామ్మోహన్ గురుస్వామి నేతృత్వంలో ఘటు పూజ, అనంతరం ఘటాల ఊరేగింపు ప్రక్రియ నిర్వహించారు. పురవీధుల్లో కొనసాగిన అమ్మవారి పటాలకు స్థానిక భక్తులు వాడ వాడలా హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు నల్లపోచమ్మ, ముత్యాలన్మ దేవాలయ కమిటీ, ఆదిజాంబవ సంక్షేమ సంఘాల సంయుక్తాధ్వర్యంలో కొనసాగుతున్న ఘటాల ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు రామ్మోహన్ గురుస్వామి, కేశవ్, శేఖర్, సురేష్, అఖిల్, ఒగ్గు కళాకారులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల ఆత్మీయ సమావేశం

**జయభేరి, పాలకొల్లు :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆక్వా రైతుల ఆత్మీయ సమావేశం లో నూతన రైతు కమిటీ ఏర్పాటు చేసుకున్నారు ఈ సమావేశంలో పాలకొల్లు నియోజకవర్గం వీరవాసరం మండల కమిటీ అలాగే భీమవరం చెందిన ఒక కమిటీ ఇలా తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఈ కమిటీలు అందరూ కలిసి ఒక సమస్య నిర్ణయానికి వచ్చి ముందుగా ప్రభుత్వానికి ఫీడ్ మరియు ఎక్స్పోర్ట్ దారులకు ఒక మెమొరండాన్ని తయారు చేసుకుని వారు అవకాశం ఇచ్చిన తేదీ గాని మమ్మల్ని ఒక తేదీ చెప్పమన్నా ఆరోజు గాని వీరందరూ చర్చకు రావాలని మా సమస్యలు పరిష్కరించాలనేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.

చర్చలకు రాకపోతే క్రాఫ్ హాలిడే మాత్రమే మా సమస్యకు పరిష్కారం అవుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఫీడ్ కంపెనీలను హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గత ప్రభుత్వాలు గానీ ప్రస్తుత ప్రభుత్వం గానీ ఆక్వా రైతులకు ఏ విధంగా లబ్ధి చేసింది లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆక్వా రంగం ద్వారా అధిక శాతంలో పనులు కడుతుంటే రైతు నష్టపోతుంటే మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు రొయ్యల మార్కెట్ రేట్ లేక ఫీడ్ ధరలు ఖర్చులు పెరిగిపోయింది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామాన్నారు. రైతు సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫీడ్ కంపెనీలు స్పందించకపోతే ఉమ్మడి పశ్చిమ, తూర్పు, కృష్ణ గోదావరి జిల్లాల రైతులందరూ ఏకమవుతామని, గోదావరి జిల్లాల రైతులందరూ కలిసి క్రాఫ్ హాలిడే ప్రకటిస్తామని, క్రాఫ్ హాల్ డే తోనే మా సమస్యల పరిష్కారానికి పోరాడు నినాదించు సాధించు అంటూ ముందుకు వెళ్తాం అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## వెలుగుమట్ల లో ఉద్రిక్తత

**జయభేరి, ఖమ్మం :** ఖమ్మం నగరంలో వెలుగుమట్ల గ్రామ రెవిన్యూలో మొత్తం 62 ఎకరాల భూదాన భూమి ఉంది.

ఆ భూమిలో 2018 నుండి సుమారు వేయి మంది గుడిసెలు వేసుకోని ఉంటూన్న వారికి ఎటువంటి మౌలిక వసతులు కల్పించటం లేదని భూదానం బోర్డు నుండి పొజిషన్ పట్టాలు హై కోర్టు నుండి కరెంటు నీటి వసతి కల్పించమని ఆర్డర్ ఉన్నా పట్టించుకోవటం లేదని పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది ప్రైవేట్ వ్యాపారులకు అధికారులు కొమ్ము కాస్తున్నారని నగరంలో ఇళ్ళు లేని వారు గుడిసెలు వేసుకుంటున్నారని ప్రభుత్వం వెంనటనే స్పందించి ఇళ్ళ పట్టాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.భూదానం భూమి కాకుండా పక్కన ఉన్న తమ భూములలోకి వస్తున్నారంటూ తమకు పట్టాలు ఉన్నాయంటూ ఖమ్మం పోలీసులను కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అశ్రయించారు.దాంతో పోలీసులు భారీగా మోహరించారు. గుడిసెలను తొలగించేందుకు పోలీసుల యత్నం చేయడంతో, తమ భూమి జోలికి రావద్దంటూ పోలీసులు భూదానం పొందిన బాధితులు అడ్డుకున్నారు. దాంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది.

# భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో మహా విప్లవం

**జయభేరి, పారిస్ :**



భారత్‌ఫ్రాన్స్ సంబంధాల్లో శుక్రవారం విప్లవాత్మక పరిణామం జరిగింది. ఇరు దేశాల ద్వైపాక్షిక సహకారం మరింత బలోపేతమయ్యే విధంగా యుద్ధ విమానం ఇంజిన్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయబోతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఎమ్మాన్యుయేల్ మేక్రన్ ద్వైపాక్షిక చర్చల అనంతరం దీనికి సంబంధించిన ప్రకటన వెలువడింది.భారత్‌ఫ్రాన్స్ సంయుక్తంగా యుద్ధ విమానం ఇంజిన్‌ను అభివృద్ధి చేయడం కోసం ఫ్రెంచ్ ఏవియేషన్ కంపెనీ సాఫ్రాన్, భారత దేశానికి చెందిన రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ ఈ ఏడాది చివరిలోగా ఓ ప్రణాళికను రూపొందిస్తాయి. ఇండియన్ మల్టీ రోల్ హెలికాప్టర్ ప్రోగ్రామ్ లో భాగంగా ఫ్రాన్స్‌లోని సాఫ్రాన్ హెలికాప్టర్ ఇంజిన్‌తో కలిసి హెవీ లిఫ్ట్ హెలికాప్టర్స్ మోటరైజేషన్ కోసం పారిశ్రామిక సహకారాన్ని ఇరు దేశాలు పెంపొందించుకుంటాయి.హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఫ్రాన్స్‌లోని సాఫ్రాన్ హెలికాప్టర్ ఇంజిన్ మధ్య ఒప్పందం కుదిరింది. భారత్‌ఫ్రాన్స్ మధ్య ఉన్న పరస్పర నమ్మకం స్ఫూర్తితో ఈ వెంచర్‌ను కుదుర్చుకున్నట్లు ఈ ప్రకటనలో తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం బదిలీలో ఇండోఫ్రాన్స్ అనుభవం ఆధారంగా క్రిటికల్ కాంపొనెంట్స్, టెక్నాలజీ బిల్డింగ్ బ్లాక్స్‌ను పంచుకోవడం, ఉమ్మడిగా అభివృద్ధి చేయడంలో ఇరు దేశాలకు పరస్పర విశ్వాసం ఉన్నట్లు తెలిపింది. భారత దేశం 26 రఫేల్‌ఎం నావల్ ఫైటర్ జెట్స్ కొనడం గురించి ఈ డాక్యుమెంట్‌లో వెల్లడించలేదు. కానీ భారత వైమానిక దళం కోసం భారత దేశం కొనుగోలు చేసిన 36 రఫేల్ యుద్ధ విమానాలను సకాలంలో భారత దేశానికి అందించడం గురించి మాత్రమే తెలిపింది.మేక్రన్‌తో సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు మూల స్తంభం రక్షణ సంబంధాలేనని చెప్పారు. పరస్పర నమ్మకానికి ఇది చిహ్నమని చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా', 'స్వయంసమృద్ధ భారత దేశం' కార్యక్రమాల్లో ముఖ్యమైన భాగస్వామి ఫ్రాన్స్ అని తెలిపారు. జలాంతర్గాములైనా, నావికా దళ విమానాలైనా, తాము కలిసికట్టుగా అభివృద్ధి చేసి, అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నామని, కేవలం తమ అవసరాలు మాత్రమే కాకుండా మిత్ర దేశాల అవసరాలను కూడా తీర్చాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌ఫ్రాన్స్ కలిసికట్టుగా పని చేస్తున్నాయన్నారు. క్రాస్ బోర్డర్ టెర్రరిజంపై కఠినంగా వ్యవహరించాలని తాము బలంగా విశ్వసిస్తున్నామన్నారు. భారత దేశ యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌ను ఫ్రాన్స్‌లో ప్రారంభించడానికి ఇరు దేశాలు అంగీకరించాయన్నారు. మోదీ ఈ నెల 13, 14 తేదీల్లో ఫ్రాన్స్‌లో పర్యటించారు. మోదీ, మేక్రన్ చర్చల అనంతరం సెల్ఫీ తీసుకున్నారు. ఈ ఫొటోను మేక్రన్ ట్వీట్ చేశారు. దీనికి కేప్షన్‌ను ఫ్రెంచ్, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఇచ్చారు. ''భారత్‌ఫ్రెంచ్ భాగస్వామ్యం కలకాలం వర్ధిల్లాలి'' అని శీర్షికను రాశారు. మోదీ దీనిని రీట్వీట్ చేసి, ''ఎప్పటికీ స్నేహితులమే'' అని తెలిపారు. మోదీ శుక్రవారం ఫ్రాన్స్ బాస్టిల్లే డే ఉత్సవాల్లో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. భారతీయ త్రివిధ దళాలు, భారత వాయు సేనకు చెందిన రఫేల్ ఫైటర్ జెట్స్ కూడా ఈ కవాతులో పాల్గొన్నాయి. మోదీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్‌ను ప్రదానం చేశారు.

# తెలంగాణ ఆత్మ, ఆలోచన పట్టని పార్టీ కాంగ్రెస్

**జయభేరి, హైదరాబాద్:**



బీఆర్ఎస్ శాసనసభా పక్ష కార్యాలయంలో మంత్రులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రులు మాట్లాడుతూ కరంట్ షాక్ తో కాంగ్రెస్ విలవిలలాడుతున్నది. కరంటు విషయంలో కాంగ్రెస్ పార్టీకి జాతీయంగా, రాష్ట్రాల వారీగా ఒక విధానం అంటూ ఉన్నదా ? తప్పులు మాట్లాడి సరిదిద్దుకోకుండా ఉల్టా చోర్ కొత్వాల్ కే డాంటే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. పొరపాటున తప్పులు మాట్లాడితే సరిదిద్దుకోవాలి కానీ ఎదురుదాడికి దిగడం పద్ధతికాదు. తెలంగాణ రైతాంగం క్షమించదు. ప్రభుత్వం యొక్క లోపాలపై విమర్శించాలంటే ఆయా రంగాలపై అధ్యయనం చేసి ఆరోపణలు చేయాలి. తెలంగాణ రైతాంగం ఇప్పుడిప్పుడే కుదురుకుంటున్నది.. రైతుకు ఎదురువచ్చి సాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ. రూ.72 వేల కోట్లు రైతుబంధు కింద రైతులకు అందించి చేయూతనిచ్చిన ప్రభుత్వం తెలంగాణ. ఒకనాడు కరంటు లేక, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయి విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగిన దుస్థితి తెలంగాణ రైతులదని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అలాంటి సమస్యలు లేవు .. తెలంగాణ రైతాంగం దీనిని గమనించి బుద్దిచెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణను ముందుకు తీసుకుపోవడంలో ఒక దార్శనికత ఉన్నదా ? ఒక ఆలోచన ఉన్నదా ? పార్టీలో మనిషికో మాట మాట్లాడతారని అన్నారు. తెలంగాణ కోసం కోట్ల మంది ఎదురుచూస్తుంటే, లక్షలాది మంది ఉద్యమిస్తుంటే, వందలమంది బలిదానాలు చేస్తుంటే తెలంగాణ అంటే దోశనా, కాఫీనా, పెసరట్టా అంటూ పరాష్కాలు ఆడారు. తెలంగాణ ఆత్మ, ఆలోచన పట్టని పార్టీ కాంగ్రెస్. అధికారం కోసం తప్ప ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ ఆలోచించలేదు.. దానికి ఉదాహరణ కాంగ్రెస్ పార్టీ పాలన. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ది ద్రోహ పాత్ర. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ గొప్పదనం కాదు. తెలంగాణ ఇచ్చామని చెప్పడంలోనే కాంగ్రెస్ అహంకారం కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ప్రజల హక్కు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఏం చేయాలన్నా ఢిల్లీలో స్విచ్ నొక్కాలి .. బీఆర్ఎస్ పార్టీ ఆత్మ తెలంగాణ రాష్ట్రం. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, ఉపాధి సంక్షోభంలో పడ్డాయి. కరంటు కష్టాలు, సాగునీటి కష్టాల నుండి పుట్టుకువచ్చిందే తెలంగాణ ఉద్యమం. శాసనసభ ఉప సభాపతిగా ఉన్నప్పుడే కేసీఆర్ కరంటు ఛార్జీల పెంపు తెలంగాణను బొందపెట్టడమే అని ప్రభుత్వానికి లేఖ రాశారని అన్నారు. అధికార మదంతో చంద్రబాబు నాయుడు రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని కేసీఆర్ విభేధించారు. ఏ విషయాలు తెలియని కొందరు సన్నాసులు నోటికొచ్చింది మాట్లాడుతున్నారు. పార్టీ ఏర్పాటుకు ముందు కొన్ని నెలల పాటు మేధోమధనం చేసి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలంగాణ తీవ్ర విద్యుత్ సంక్షోభం ఎదుర్కొన్నది. నేడు ఆ పరిస్థితి నుండి తెలంగాణ బయటకు వచ్చింది. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ ముందున్నది. 40 శాతం విద్యుత్ తెలంగాణ వ్యవసాయ రంగం వినియోగిస్తున్నది. 24 గంటల కరంటు మూలంగా విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఐటీ రంగం నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. 24 గంటలు వ్యవసాయానికి ఉచిత కరంటు విషయంలో బీఆర్ఎస్ పార్టీలో, ప్రభుత్వంలో చర్చించింది. 24 గంటల కరంటు సరఫరాను జీర్ణించుకోలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

# ప్రచార కమిటీలోకి పొంగులేటీ

**జయభేరి, ఖమ్మం:**



తెలంగాలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ దూకుడు పెంచుతోంది. ఇందులో భాగంగా... టీపీసీసీ ప్రచార కమిటీని ప్రకటించింది. ఇందులో పొంగులేటికి కీలక బాధ్యతలు అప్పగించింది. మరికొద్ది రోజుల్లోనే తెలంగాణలో ఎన్నికల సమరం మొదలుకాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ ఆ మూడ్ లోకి వెళ్లాయి. ఎవరికి వారిగా గెలిచే అభ్యర్థులపై దృష్టిపెట్టాయి. ఏ మాత్రం తేడా అనిపించినా... పక్కనపెట్టేస్తూ కొత్త వారి కోసం అన్వేషించే పనిలో పడ్డాయి. ఇక ఈసారి ఎలాగైనా తెలంగాణను కొట్టాలని భావిస్తున్న కాంగ్రెస్ మాత్రం....గతానికి భిన్నంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పలు రకాల డిక్లరేషన్ లను ప్రకటించి... జనాల్లోకి తీసుకెళ్తోంది. ఇదే సమయంలో ఆపరేషన్ ఆకర్షన్ పై గురి పెట్టింది. పొంగులేటి, జూపల్లితో పాటు ఇతర నేతలను పార్టీలోకి రప్పించటంలో సక్సెస్ అయింది. త్వరలోనే కొల్లాపూర్ వేదికగా భారీ సభను నిర్వహించబోతుంది. ఇదిలా ఉంటే... వచ్చే ఎన్నికల కోసం కొత్త ప్రచార కమిటీని ప్రకటించింది కాంగ్రెస్. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది టీపీసీసీ ప్రచార కమిటీకి గతంలో చైర్మన్‌గా ఉన్న మధు యాష్కీ గౌడ్ కు మరోసారి అవకాశం కల్పించింది కాంగ్రెస్. ఇటీవలే కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రచార కమిటీలో చోటు కల్పించింది. టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలు ఇచ్చారు. కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీల ఉండగా... మొత్తం 37 మందిని కార్యనిర్వాహక సభ్యులుగా నియమించింది.టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కత్తి కార్తీక గౌడ్, మహ్మద్ జావేద్ అక్రమ్, నరేంద్ర ముదిరాజ్, జూలూరు ధనలక్ష్మి గౌడ్, చనగాని దయాకర్ గౌడ్, వరంగల్ రవి, నాగన్న, అముగోతు వెంకటేశ్, రాములు యాదవ్, దాస్ గౌడ్, కెప్టెన్ కరుణాకర్ రెడ్డి, గడుగు రోహిత్, బండ శంకర్, కోలా వెంకటేశ్, దినేశ్ సాగర్ ముదిరాజ్, గోపాల్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, శ్రీకొండ మల్లేష్, కోట శ్రీనివాస్, గిరి కొండల్, సంగీతం శ్రీనివాస్, చారులత రాథోడ్, రేణుక, గిరి నాగభూషణం, భీం భరత్, కె.శివ కుమార్, సాయిని రవి, రఘువీర్ గౌడ్, డా.కె.విజయ్‌కుమార్, జి. లోకేశ్ యాదవ్, ఏఎం ఖాన్, జంగారెడ్డి, డా. వద్దేపల్లి రవి, తాటికొండ శ్రీనివాస్, డా. మోతీలాల్‌ను కార్యనిర్వాహక సభ్యులుగా ఉన్నారు. ఇక పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత, కౌన్సిల్ నేత, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ప్రచార కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చారు.మరోవైపు లోక్ సభ స్థానాలకు సంబంధించి కూడా కీలక నిర్ణయం తీసుకుంది కాంగ్రెస్ హైకమాండ్. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు పర్యవేక్షకులను నియమించింది. ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్య నేతలకు ఈ బాధ్యతలను ఇచ్చింది. ఈ మేరకు జాబితాను విడుదల చేసింది.

ప్రభాత
jayabheridaily.com
జయభేరి


# రావాలి కోహ్లీ.. కొట్టాలి సెంచరీ..

## 1673 రోజులుగా ఎదురుచూపులు!

టెస్టులో విదేశీ గడ్డపై కోహ్లీ సెంచరీ కోసం విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. వెస్టిండీస్‌తో జరుగుతున్న 2వ టెస్టులో సెంచరీతో విరాట్ కోహ్లీ విదేశీ గడ్డపై సెంచరీ కరువును ఛేదిస్తాడా? ఇప్పుడు ఇదే విషయంపై చర్చించుకున్నారు ఇండియన్ క్రికెట్ లవర్స్.

టెస్టుల్లో విదేశీ గడ్డపై విరాట్ కోహ్లీ సెంచరీ చేసి చాలా రోజులు అవుతుంది. దీంతో అతడి ఫ్యాన్స్ వెస్టిండీస్ సిరీస్ లోనైనా.. ఈ కరువును ఛేదిస్తాడా అని చర్చించుకుంటున్నారు. డొమినికాలోని విండ్సర్ పార్క్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్ 141 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో భారత జట్టు 10 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా తరఫున ఇద్దరు ఓపెనర్లు సెంచరీలు చేయడం విశేషం.

అరంగేట్రం ఆటగాడు జైస్వాల్ 171 పరుగులు చేయగా, రోహిత్ శర్మ 103 పరుగులు చేశాడు. ఈ సిరీస్ లో టీమిండియా తరఫున అత్యధిక స్కోరు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఉన్నాడు. 182 బంతులు ఎదుర్కొన్న విరాట్ కోహ్లీ 5 ఫోర్లతో 76 పరుగులు చేశాడు. కోహ్లీ 75 పరుగులు దాటడంతో అభిమానులు సెంచరీ చేస్తారని ఎదురుచూశారు. కానీ రహీం కార్న్‌వాల్ వేసిన బంతిలో అతానాజ్‌కి క్యాచ్ ఇచ్చి విరాట్ కోహ్లీ లొంగిపోయాడు. దీంతో విరాట్ కోహ్లీ కేవలం 24 పరుగుల తేడాతో సెంచరీకి దూరమయ్యాడు. ముఖ్యంగా



విరాట్ కోహ్లీ విదేశాల్లో బ్యాట్‌తో టెస్టు సెంచరీ సాధించి 5 ఏళ్లు పూర్తయ్యాయి. అంటే 2018లో కింగ్ కోహ్లీ చివరిసారిగా విదేశాల్లో టెస్టు సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఆ మ్యాచ్‌లో 257 బంతులు ఎదుర్కొన్న కోహ్లీ 123 పరుగులు చేశాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ బ్యాట్‌కు విదేశాల్లో టెస్టు సెంచరీ నమోదు కాలేదు. భారత్ వెలుపల కింగ్ కోహ్లీ టెస్టు సెంచరీ చేసి 1673 రోజులు గడిచాయి. ఇప్పుడు విరాట్ కోహ్లీ వెస్టిండీస్‌తో 2వ టెస్టు మ్యాచ్‌ను ఎదుర్కొనున్నాడు. వెస్టిండీస్‌తో జూలై 20 నుంచి ప్రారంభం కానున్న 2వ టెస్టు మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ సెంచరీ సాధించి విదేశీ గడ్డపై సెంచరీ కరువును ఛేదిస్తాడో లేదో చూడాలి. ఈ విషయంపై ఇటీవలే.. మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా మాట్లాడాడు. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ లో కోహ్లీ తన విదేశీ సెంచరీ కరువును తొలగిస్తాడని జోస్యం చెప్పాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ ఐదేళ్లుగా విదేశీ టెస్ట్ సెంచరీ సాధించకపోవడం చాలా ఆసక్తికరమైన విషయం. చివరిసారిగా 2018లో సెంచరీ చేశాడు.

# భారత ఆటగాళ్లు టెస్టు అరంగేట్రంలోనే 150కి పైగా పరుగులు



టెస్టు క్రికెట్ అరంగేట్రంలోనే 150 పరుగులు చేయడం అంటే చిన్న విషయం కాదు. ముగ్గురు భారత్ బ్యాట్స్ మెన్ తమ తొలి టెస్టు మ్యాచ్ లోనే 150కి పైగా పరుగులు చేశారు. టెస్ట్ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయడం ఏ క్రికెటర్కైనా ఉత్తేజాన్ని కలిగిస్తుంది. మొదటిసారి సుదీర్ఘ ఫార్మాట్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం చాలా ప్రత్యేకమైన సందర్భం. ఆటగాళ్ల స్వభావాన్ని, సహనం, బలం, ఏకాగ్రతను కూడా పరీక్షిస్తుంది. అందుకే, టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఆటగాడు భారీ స్కోరును కొట్టడం చాలా అరుదు. క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన టెస్ట్ ఆడే దేశాల్లో భారత్ ఒకటి అయినప్పటికీ, కేవలం ముగ్గురు క్రికెటర్లు మాత్రమే తమ అరంగేట్రంలో 150 కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఇంతకీ ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరు?

యశస్వి జైస్వాల్ ఈ జాబితాలోకి వచ్చిన కొత్త పేరు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో టెస్టు క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన జైస్వాల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన ఇచ్చాడు. డొమినికా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 387 బంతులు ఎదుర్కొని 16 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 171 పరుగులు చేశాడు. 150 పరుగులు చేసే వరకు ఎంతో ఓపికగా బ్యాటింగ్ చేసిన జైస్వాల్ ఈ సమయంలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదు. భారత్ తరఫున అరంగేట్రంలోనే అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా జైస్వాల్ నిలిచాడు. రోహిత్ శర్మభారత క్రికెట్ జట్టు తరఫున తన తొలి టెస్టు మ్యాచ్‌లోనే 150కి పైగా పరుగులు చేసిన ఆటగాడు. అతను 2007 T20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగం. ODI క్రికెట్‌లో చాలా మ్యాచ్‌లు ఆడాడు. 2013లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అయితే అరంగేట్రం మ్యాచ్‌లో రోహిత్ అద్భుతంగా రాణించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 177 పరుగులు చేశాడు. అరంగేట్రంలోనే 150కి పైగా పరుగులు చేసిన తొలి భారత ఆటగాడిగా శిఖర్ ధావన్ నిలిచాడు. 2013లో పీసీఏ ఐఎస్ బింద్రా స్టేడియంలో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుపై ధావన్ ఈ ఘనత సాధించాడు. ఆ మ్యాచ్‌లో 187 పరుగులు చేసి భారత్ విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు.

# చరిత్ర సృష్టించిన వొంద్రొసోవా..

## వింబుల్డన్ టైటిల్ కైవసం.. భారీ ప్రైజ్‌మనీ

వింబుల్డన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను మార్కెటా వొంద్రొసోవా కైవసం చేసుకుంది. ఫైనల్‌లో ఓన్స్ జబెర్‌ను ఓడించి చరిత్ర సృష్టించింది.

ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో చెక్ రిపబ్లిక్ ప్లేయర్ మార్కెటా వొంద్రొసోవా చరిత్ర సృష్టించింది. వింబుల్డన్ మహిళల సింగిల్స్ టైటిల్ సాధించిన తొలి అన్‌సీడెడ్ ప్లేయర్‌గా రికార్డు సాధించింది. లండన్‌లో శనివారం జరిగిన వింబుల్డన్ మహిళల సింగిల్స్ ఫైనల్‌లో వొంద్రొసోవా 64, 64 తేడాతో ప్రపంచ ఆరో ర్యాంకర్ ఓన్స్ జబెర్(తునిషియా)ను ఓడించింది. దీంతో తన కెరీర్లో తొలి గ్లాండ్‌స్లామ్ టైటిల్‌ను వొంద్రొసోవా కైవసం చేసుకుంది. 42వ ర్యాంకులో ఉంటూ అన్‌సీడెడ్‌గా ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగి.. ఏకంగా వింబుల్డన్ టైటిల్‌నే కైవసం చేసుకుంది. వింబుల్డన్ విజేతగా నిలిచిన 24ఏళ్ల వొంద్రొసోవా.. టైటిల్‌తో పాటు 2.35 మిలియన్ యూరోల (సుమారు రూ.25కోట్లు) ప్రైజ్‌మనీని సొంతం చేసుకుంది. మ్యాచ్ ఎలా సాగిందంటే..

వింబుల్డన్ మహిళల సింగిల్స్ ఫైనల్ మ్యాచ్ ఆరంభంలో జబెర్ పైచేయి సాధించింది. తొలి సెట్‌లో రెండు గేమ్‌లు గెలిచింది. అయితే, వెంటనే మార్కెటా వొంద్రొసోవా పుంజుకుంది. స్లో స్లైస్‌లు, అద్భుతమైన యాంగిల్లతో బంతిని బాదింది. అద్భుతంగా ఆడింది. జబెర్ మళ్లీ పుంజుకున్నా.. మార్కెటా మరోసారి విజృంభించింది. తొలి సెట్‌ను 64తో కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో వొంద్రొసోవా, జబెర్ మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. ఓ దశలో సెట్ 33కు వచ్చింది. ఆ తరుణంలో జబెర్ ఓ గేమ్ గెలిచి ముందంజ వేసింది. అయితే, ఆ తర్వాత మార్కెటా వొంద్రొసోవా విజృంభించింది. దూకుడుగా ఆడింది. ఇక ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. జబెర్ సర్వీస్‌ను కూడా చెక్ ప్లేయర్ బ్రేక్ చేసింది. రెండో సెట్‌ను కూడా 64తో కైవసం చేసుకొని.. మ్యాచ్ గెలిచింది వొంద్రొసోవా.



జబెర్‌కు షాకిచ్చి.. టైటిల్ ఎగరేసుకుపోయింది. కాగా, ఈ మ్యాచ్ మొత్తం మీద ఒకే ఏస్ (జబెర్) నమోదైంది. ప్రత్యర్థి సర్వీస్‌ను వొంద్రొసోవా ఆరుసార్లు బ్రేక్ చేసి ఆధిపత్యం చెలాయించింది. 2022 వింబుల్డన్ మహిళల సింగిల్స్ ఫైనల్‌లోనూ ఓన్స్ జబెర్.. రిబకినా చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచింది. మళ్లీ ఇప్పుడు ఏకంగా అన్‌సీడెడ్ వొంద్రొసోవా చేతిలో ఓడి తన గ్రాండ్‌స్లామ్ కలను జబెర్ మరోసారి చేజార్చుకుంది.

# భర్తపై భార్య ప్రియుడి కాల్పులు

**జయభేరి, హైదరాబాద్ :**

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్‌లో కాల్పులు కలకలం సృష్టించాయి. శామీర్‌పేటలో ఉన్న సెలబ్రిటీ క్లబ్‌లో ఓ యువకుడిపై మరో వ్యక్తి కాల్పులు జరిపాడు. క్లబ్‌లోకి ఓ వివాహిత తన ప్రియుడితో కలిసి వచ్చింది. తన భార్య మరో వ్యక్తితో కలిసి వెళ్లిందని తెలుసుకున్న ఆమె భర్త అక్కడికి చేరుకున్నాడు. ఇద్దరు రెడ్‌హ్యాండెడ్‌గా దొరకడంతో.. వివాహేతర సంబంధంపై వారిని నిలదీశాడు.వారి మధ్య మాటా మాటా పెరగడంతో కోపోద్రిక్తుడైన ప్రియుడు తన వద్ద ఉన్న ఎయిర్‌గన్‌తో భర్తపై కాల్పులు జరిపాడు. దీంతో అతడు గాయపడ్డాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. వివాహేతర సంబంధమే కాల్పులకు కారణమని నిర్ధారించారు.

# కేబీఆర్ పార్క్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు



**జయభేరి, హైదరాబాద్:**

కేబీఆర్ పార్క్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి అనంద్ శనివారం సిసికెమెరాలను ప్రారంభించారు. హైదరాబాద్ సిపి సివి అనంద్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పబ్లిక్ సేఫ్టీ ఆక్ట్ తీసుకురావడం జరిగింది... ఈ ఆక్ట్ లో భాగంగా పార్కింగ్ వంటి ప్రదేశాలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటై చేయాలి. ఎవరి ప్రదేశంలో వారు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సేఫ్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా 2500 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసిన వాటిని మెంటనెన్స్ చేయాలి. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలలో 50 శాతం పనిచేయడం లేదు. వాటి లైఫ్ ఐపోయిన్ది. కోవిడ్ తర్వాత దాతలు ముందుకు రావడం తగ్గింది. ఇప్పుడు మళ్ళీ ముందుకు వచ్చారు. కేబీఆర్ పార్క్ చుట్టూ 152 కొత్త కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. కేబీఆర్ పార్క్ ని ఆనుకోని ఉన్న రోడ్ నెంబర్ 36, పరిసర ప్రాంతాలలో 112 కొత్త కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. 6 నెలల క్రితం గంట వ్యవధిలో 6 చైన్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయి. చైన్ స్నాచింగ్ జరిగిన 1 వ్యవధిలో నిందితులు వచ్చిన ప్రదేశం, ఆ సమయంలో వారు ఎక్కడ ఉన్నారో గుర్తించగలిగం... అది ఫేస్ రికగనైజేషన్ కెమెరాలతో సాధ్యం అయ్యింది. తెలంగాణ రాష్ట్రం లో పోలీస్ లకు ఇస్తున్న సదుపాయం ఇతర దేశాలలో కూడా లేవు... ఇతర దేశస్తులు ఇక్కడ పోలీసుల సదుపాయాలు , అధునాతన టెక్నాలజీ చూసి విస్తుపోయారని అన్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో ఉన్న వారు సీసీటీవీ ప్రాజెక్ట్ కోసం సహాయం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

# కరెంటు కోతలతో రోడ్డు ఎక్కిన రైతులు

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట జిల్లా నూతనకల్ మండంల లో గత నాలుగు రోజులుగా విద్యుత్ అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని నూతనకల్ సబ్ స్టేషన్ ముందు రైతులు ఆందోళన చేపట్టారు. సబ్ స్టేషన్ లో ఏ ఒక్క అధికారి కూడా అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహించిన రైతులు నూతనకల్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న ఈ ప్రభుత్వం కనీసం ఎనిమిది గంటలు కూడా విద్యుత్ అందించడం లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# వివాదంలో సినీ నటుడు సాయిధరమ్ తేజ్



**జయభేరి, శ్రీకాళహస్తి:**

సినీ నటుడు సాయి ధరమ్ తేజ్ వివాదంలో చిక్కుకున్నాడు. శుక్రవారం నాడు అయన శ్రీ కాళహస్తిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి హారతి ఇచ్చారు. అనవాయితీ ప్రకారం పూజారులు తప్ప మరి ఎవ్వరు ఇవ్వకూడదు. సాయి ధరమ్ తేజ్ హారతి ఇవ్వడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలా అనుమతి ఇచ్చారు అంటు ఆలయ అధికారులు పై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

**జయభేరి, తిరుపతి :**

ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లాలోని వెంకటగిరి నుండి 2023,24 సం. కుగాను రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు వరుసగా ఐదవసారి వైఎస్ఆర్ నేతన్న నేస్తం నగదును కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేయనున్న నేపథ్యంలో సిఎం పర్యటన ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి కె. నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి, సిఎం కార్యక్రమాల సమన్వయ కర్త మరియు ఎమ్మెల్సీ తలశిల రఘురాం సంయుక్తంగా జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, తిరుపతి ఎంపీ ఎం. గురుమూర్తి, ఎమ్మెల్సీ మేరుగు మురళి, చంద్ర శేఖర్ రెడ్డి, బల్లి కళ్యాణ చక్రవర్తి, ఎమ్మెల్యే లు కిలివేటి సంజీవయ్య, కోనేటి ఆదిమూలం, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ రాంకుమార్, జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి, జెసి డి కె బాలాజీలతో కలిసి సమీక్షిస్తూ సిఎం పర్యటనకు ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. శనివారం ఉదయం స్థానిక వెంకటగిరిలోని నేదురుమల్లి కాంపౌండ్ లోని సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటనకు విధులు కేటాయించబడిన అధికారులతో మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

'ఆర్ఆర్ఆర్' వంటి ఇండస్ట్రీహిట్ తర్వాత దాదాపు ఏడాది గ్యాప్ తీసుకుని ఇటీవలే దేవర సెట్‌లోకి అడుగుపెట్టాడు తారక్. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఇప్పటికే రెండు భారీ షెడ్యూల్‌స్‌ను పూర్తి చేసుకుంది. లేటెస్ట్‌గా విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు విశేష స్పందన వచ్చింది. రగ్గడ్ లుక్‌లో, రక్తపు మరకలతో ఉన్న తారక్ పోస్టర్ అభిమానులనే కాదు, సినీ లవర్‌స్‌ను సైతం ఉర్రూతలూగించింది. అసలు సిసలైన మాస్ అవతారంలో తారక్‌ను చూపించాడంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కొరటాలపై పొగడ్తల వర్షం కురిపించారు. వచ్చే ఏడాది సమ్మర్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కుతున్న ఈ సినిమా అదే స్పీడ్‌తో షూటింగ్‌ను కూడా పూర్తి చేసుకుంటూ వస్తుంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి మరో భారీ అప్‌డేట్‌ను ప్రకటించారు. లెటెస్ట్‌గా ఈ సినిమా ఓ భారీ యాక్షన్ సీక్వెన్‌స్‌ను పూర్తి చేసుకున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్‌స్‌తో చిత్రయూనిట్ శరవేగంగా ఈ సినిమా షూటింగ్‌ను పూర్తి చేస్తున్నారు. సముద్రం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తారక్‌కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తుంది. ఇక ఆచార్యతో కోలుకోలేని దెబ్బతిన్న కొరటాల శివ దేవరతో ఎలాగైనా గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వాలని కసితో ఉన్నాడు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించబోతున్న ఈ సినిమాను యువ సుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాడు.



## 'బ్రో' చిత్రం యుగళగీతం 'జాణవులే' విడుదల

తెలుగు సినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ ద్వయం మొదటిసారి కలిసి నటిస్తున్న 'బ్రో' చిత్రం కోసం జీ స్టూడియోస్‌తో చేతులు కలిపింది. సముద్రఖని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించిన ఈ సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రోమోలు, టీజర్, మొదటి పాట 'మై డియర్ మార్కండేయ'కు అద్భుతమైన స్పందన రాగా, 'బ్రో' నుండి రెండవ పాట 'జాణవులే' విడుదలైంది. ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. స్వరకర్త స్వయంగా కె ప్రణతితో కలిసి ఆలపించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. 'జాణవులే' పాట విడుదల కార్యక్రమం తిరుపతిలో అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి ధరమ్ తేజ్, సముద్రఖని, ప్రముఖ నిర్మాత ఎన్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అభిమానుల కేరింతల మధ్య ఎంతో ఆహ్లాదకరంగా సాగిన ఈ వేడుకలో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ.. "మా గురువు, మేనమామ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రేమ, ఆశీస్సులు మాపై ఎల్లప్పుడూ ఉంటాయి. ఆయనతో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే మీ ప్రేమ, అభిమానం నాపై ఎప్పుడూ ఇలాగే కురిపించాలని కోరుకుంటున్నాను. రోడ్డు ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. సముద్రఖని మాట్లాడుతూ.. "నా బ్రో సాయి ధరమ్ తేజ్‌తో కలిసి పని చేయడం ప్రతిరోజూ పండగలా ఉంటుంది. త్రివిక్రమ్ అన్నయ్యకి, నిర్మాతలు విశ్వప్రసాద్ ధన్యవాదాలు. ఈ యుగళగీతం ఆకట్టుకునే కోరస్ విభాగాలతో ఆకర్షణీయమైన సంగీత హుక్ తో కట్టిపడేసేలా ఉంది. "జాణవులే నెరజాణవులే.. నా జాన్ నువ్వులే జాణవులే.. వాణివిలే అలివేణివిలే.. నా మూన్ నువ్వులే జాణవులే" అంటూ కథానాయకుడు తన ప్రేయసిపై తనకున్న ఇష్టాన్ని తెలుపుతున్న అందమైన పంక్తులతో పాట ప్రారంభమైంది. "నా ఎదల కథను మొదలు పెడితె ముందుమాట నీదే.. నీ కవల కలువ కనులు పలికె భాష చెప్పరాదే" వంటి పంక్తులతో పాట ఎంతో అందంగా సాగింది. నాయకానాయికల కెమిస్ట్రీని, అద్భుతమైన లొకేషన్‌ల అందాన్ని ఛాయాగ్రాహకుడు కెమెరా కంటితో చక్కగా బంధించారు. మంచి అనుభూతిని పంచుతూ, ఎంతో ఆహ్లాదకరంగా సాగిన ఈ పాట మళ్ళీ మళ్ళీ వినాలి అనిపించేలా ఉంది. ఆకట్టుకునే కాస్ట్యూమ్స్, సాయిధరమ్ తేజ్‌కేతిక స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్ కలిసి ఈ పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. అద్భుతంగా స్వరపరిచిన పాటలకు ఎల్లప్పుడూ మంచి స్పందన లభిస్తుంది.



## కీర్తి సురేష్ సినిమా పూజా కార్యక్రమం

'ఒకే ఒక జీవితం', 'సుల్తాన్', 'ఖైదీ', 'ఖాకీ' వంటి విలక్షణమైన, విజయవంతమైన చిత్రాల అందించిన నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్, కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో తెలుగుతమిళ ద్విభాషా యాక్షన్ థ్రిల్లర్ ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి నూతన దర్శకుడు గణేష్‌రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు.ఈ ఫిమేల్ ఒరియంటెడ్ కథ ఎక్సయిటింగ్ స్క్రీన్ ప్లే, ట్విస్ట్‌లు, టర్న్‌లు, అత్యుత్తమ సాంకేతికతతో ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ని ఇవ్వనుంది. కీర్తి సురేష్ సరికొత్త పాత్రలో ప్రేక్షకులు, అభిమానులని అలరించనున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమాలు చెన్నైలో గ్రాండ్ గా జరిగాయి. కీర్తి సురేష్, నిర్మాతలు ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు, దర్శకుడు గణేష్ రాజ్ తో పాటు ఇతర సాంకేతిక నిపుణులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ చిత్రానికి మాధేష్ మాణికం సినిమాటోగ్రాఫర్ కాగా, జెవి మణికంద బాలాజీ ఎడిటర్ గా పని చేస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్ శక్తీ వెంకట్‌రాజ్, యాక్షన్ డైరెక్టర్ గా పీసీ స్టంట్స్ పని చేస్తున్నారు.ఈ చిత్రం గురించి నిర్మాత ఎస్ఆర్‌ప్రభు మాట్లాడుతూ..
"ఈ చిత్రం థ్రిల్లింగ్ కథనం, అత్యుత్తమ సాంకేతికతతో సరికొత్త అనుభూతిని ఇస్తూ అందరినీ అలరిస్తుంది" అన్నారు.



## హీరో విశాల్, దర్శకుడు హరి కాంబినేషన్ లో భారీ చిత్రం




'తమిరభరణి' 'పూజై' వంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత హీరో విశాల్, దర్శకుడు హరి కాంబినేషన్ లో భారీ చిత్రం స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ & జీ స్టూడియోస్ సౌత్, ఇన్వెనియో ఆరిజిన్ అలంకార్ పాండియన్ సంయుక్త నిర్మాణం గ్రాండ్ గా జరిగిన పూజా కార్యక్రమం షూటింగ్ ప్రారంభం. 'తామిరభరణి', 'పూజై' సూపర్ హిట్‌ల తర్వాత హీరో విశాల్, దర్శకుడు హరి కలసి చేస్తున్న భారీ చిత్రాన్ని స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్ , జీ స్టూడియోస్ సౌత్ సంయుక్తంగా నిర్మిస్తుంది. ఇన్వెనియో ఆరిజిన్ అలంకార్ పాండియన్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇంకా టైటిల్ పెట్టని ఈ సినిమా పూజా కార్యక్రమం గ్రాండ్ గా జరిగింది. ఈరోజు నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైయింది. చెన్నై, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో చిత్రీకరణ జరుపుకోనుంది. ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. విశాల్‌కి ఇది 34వ సినిమా. స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్ , జీ స్టూడియోస్ సౌత్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఇన్వెనియో ఆరిజిన్ అలంకార్ పాండియన్ సహనిర్మాత. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ఇంకా టైటిల్ ఖరారు కాలేదు. ఇంట్రస్టింగ్ రేసీ స్క్రీన్ ప్లే తో చిత్రాలను తీయడంలో నిపుణుడు దర్శకుడు హరి. యాక్షన్ ప్యాక్డ్ పాత్రలు చేయడంలో విశాల్ పేరు పొందారు. ఇంతకుముందు వీరి కలయికలో 'పూజై', 'తామిరభరణి' చిత్రాల బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. ఈ కొత్త చిత్రానికి ప్రముఖ నటీనటు, సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.ఈ చిత్రం గురించి స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్ నిర్మాత కార్తికేయన్ సంతానం మాట్లాడుతూ.. విశాల్, హరి కాంబినేషన్ లో సినిమా చేయడం నిర్మాతలుగా మాకు ఎగ్జైటింగ్‌గా వుంది. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తుందనే నమ్మకం వుంది'అన్నారు .ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఎం. సుకుమార్, ఎడిటింగ్: టి.ఎస్. జై, ఆర్ట్ డైరెక్టర్ కాళి, ప్రేమ్‌కుమార్, స్టంట్స్ దిలీప్ సుబ్బరాయన్, సాహిత్యం వివేకా. ఆసక్తికరమైన కథాంశం, ఎక్సయిటింగ్ స్క్రీన్‌ప్లేతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

## ఇండియాలో జూలై 21న విడుదల




రెబల్ స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ ల అత్యంత ప్రతిష్టాత్మక ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్ట్ K' అనేక ఆకర్షణలతో ఇప్పటికే దేశవ్యాప్తంగా సందడి చేస్తోంది. ప్రాజెక్ట్ K అత్యంత ఖరీదైన ఇండియన్ సినిమా, ఇండియన్ సూపర్ స్టార్స్ ఈ చిత్రంలో అలరించనున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ, ప్రభాస్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోనున్నారు.
ప్రాజెక్ట్ K శాన్ డియాగో కామిక్‌కాన్ 2023లో లాంచ్ అవుతున్న మొట్టమొదటి భారతీయ చిత్రం. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ K టైటిల్, గ్లింప్స్ అక్కడ జరిగే ఈవెంట్ లో భారత ప్రామాణిక కాలమానం( (IST) ప్రకారం జూలై 20న అమెరికాలో, జూలై 21న ఇండియాలో విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రభాస్, అమితాబ్ బచ్చన్ లు పిడికిలి షేక్ చేయడం కనిపిస్తోంది.ఈ వేడుకకు ప్రభాస్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, నాగ్ అశ్విన్, చిత్ర నిర్మాతలు హాజరుకానున్నారు.
'ప్రాజెక్ట్ K' వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న బహుభాషా సైన్స్ ఫిక్షన్ చిత్రం. ఈ చిత్రంతో సినిమా నిర్మాణ చరిత్రలో వైజయంతీ మూవీస్ సక్సెస్ ఫుల్ గా యాభై ఏళ్ళు పూర్తి చేసుకుంటుంది. చాలా మంది సూపర్‌స్టార్లు, అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు కలిసి పనిచేస్తున్న ఇంత పెద్ద ప్రాజెక్ట్‌ను దేశం ఎన్నడూ చూడలేదు. దర్శకుడు నాగ్ అశ్విన్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రపంచ స్థాయి నిర్మాణ ప్రమాణాలతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టెక్నికల్‌గా ఈ సినిమా నెక్స్ట్ లెవల్ లో ఉండబోతోంది.
ప్రాజెక్ట్ K జనవరి 12, 2024న సంక్రాంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సితార ఘట్టమనేని మొదటి పారితోషికాన్ని ఛారిటీకి

హైదరాబాద్ పార్క్ హయత్...సితార ఘట్టమనేని తన అమ్మ నమ్రత ఘట్టమనేనితో కలిసి PMJ జ్యువెల్స్ సితార సిగ్నేచర్ కలక్షన్స్, లుక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. తాను ఓ వాణిజ్య ప్రకటనలో నటించినందుకు తన తొలి పారితోషకాన్ని చారిటీ కోసం వెచ్చించానని సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత కుమార్తె సితార ఘట్టమనేని అన్నారు. ఆమె నటించిన PMJ జ్యువెల్స్ షార్ట్ స్వీట్ ఫీచర్ ఫిల్మ్ "ప్రిన్సెస్" ప్రివ్యూతో పాటు, ఆమె తన తల్లి నమ్రత ఘట్టమనేనితో కలిసి బంజారా హిల్‌స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో లుక్ బుక్ సితార కలెక్షన్‌ను కూడా ప్రారంభించింది. దేశంలో తన పేరు మీద సిగ్నేచర్ కలక్షన్స్ స్టార్ సితార. ఈ సందర్భంగా సితార మీడియాతో ముచ్చటించారు. తనకు సినిమాలంటే ఇష్టమని, సినిమాల్లో నటించడమంటే చాలా ఆసక్తి అని చెప్పింది. తన తల్లి నుంచి ఎంతో ఆత్మవిశ్వాసం నేర్చుకున్నానని చెప్పింది. న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్‌లో PMJ జ్యువెల్స్ ద్వారా సిగ్నేచర్ కలక్షన్స్ ప్రారంభించడం పట్ల తన తండ్రి మహేష్ బాబు చాలా సంతోషంగా ఉన్నారని ఆమె అన్నారు. మరియు అతను యాడ్ వీడియో చూసినప్పుడు చాలా ఎమోషనల్ అయ్యాడు. నమ్రత కూడా తమ కొడుకు గౌతమ్ సినిమాల్లోకి రావచ్చని, అయితే ప్రస్తుతం అతని చదువుపై ఆసక్తి ఉందని చెప్పారు. శౌర్య పరువు దర్శకత్వం వహించిన ఈ షార్ట్ ఫిల్మ్‌ని PMJ జ్యువెల్స్ అధికారికంగా జూలై 19, 2023న విడుదల చేయనుంది. PMJ జ్యువెల్స్ ప్రిన్సిపల్ డిజైనర్ డైరెక్టర్ దినేష్ జైన్, డైరెక్టర్ రక్షిత జైన్, నిమేష్, కిరణ్, సీమ, శిల్ప తదితరులు ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com